TIMES OF VARTHA (05-11-2024)MADK_times of varha main (13-2).qxd 11/5/2024 6:17 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ మంగళవారం, 05 - నవంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 91 పేజీలు 08 వెల : 6/-

8న సీఎం మూసీ బాట

- నది పరీవాహక గ్రామాల్లో సీఎం రేవంత్ పాదయాత్ర
- యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహుడి దర్శనం
- తర్వాత యాదాద్రి జిల్లా మూసీ కాలుష్య బాధిత రైతులతో మాటా-ముచ్చట
- నాగారం నుంచి ఇంద్రపాలనగరం దాకా ముఖ్యమంత్రి పాదయాత్ర చేసే అవకాశం
- సంగెం నుంచి బొల్లంపల్లి వరకూ పరిశీలన
- మూసీ పునరుజ్జీవం ఆవశ్యకతపై వివరణ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మూసీ నది పునరుజ్జీవం విషయంలో ముందుకే వెళతామంటూ ఇటీవల స్పష్టం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఆ దిశగా ప్రత్యక్ష కార్యాచరణ కు దిగుతున్నారు. మూసీ నది కాలుష్యం కారణంగా భువనగిరి జిల్లాలోని పరీవాహక గ్రామాల ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకురానున్నారు. ఈ మేరకు బాధిత ప్రజలతో స్వయంగా మాట్లాడేందుకు ఆ ప్రాంతంలో పర్యటించనున్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలో పాదయాత్ర చేపట్టే యోచనలో ఉన్నారు. ఇందుకు తన పుట్టినరోజునే ముహూర్తంగా సీఎం ఎంచుకున్నారు. ఈ నెల 8న తన పుట్టినరోజును పురస్కరి ంచుకుని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకోనున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అభివృద్ధి పనులనూ ఆయన సమీక్షించనున్నారు. దీంతోపాటు మిషన్ భగీరథ పథకంలో భాగంగా మల్లన్నసాగర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాకు 200 కోట్లతో చేపట్టనున్న తాగునీటి పైపులైన్ నిర్మాణానికి పైలాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారు.

మూసీ కాలుష్య బాధితులతో మాటా-ముచ్చట

యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో మూసీ కాలుష్య బాధితులతో సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించనున్న మాటా-ముచ్చట కార్యక్రమం ప్రత్యేకంగా నిలవనుంది. ఈ జిల్లాలో ముఖ్యంగా నాగారం నుంచి ఇంద్రపాలనగరం వరకు మూసీ నది పరిసర ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు, రైతులు మూసీ కాలుష్యంతో దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్యం, పంటల పరంగా తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. సంగెం నుంచి బొల్లంపల్లి వరకు కూడా మూసీ నది పరిసర ప్రాంతాల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించి.. దశాబ్దాలుగా అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న బాధలను అడిగి తెలుసుకోనున్నారు. అదే సమయంలో మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు.. వారి కష్టాలను ఎలా తీరుస్తుందన్నదీ వివరించనున్నారు. తద్వా రా మూసీ పునరుద్ధరణ ప్రాజెక్టుకు ప్రజల మద్దతును కూడగట్టనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేపట్టే అవకాశం కూడా ఉందని పేర్కొన్నాయి.

ఒకటి, రెండు రోజుల్లో ఖరారు..

వాస్తవానికి మూసీ కాలుష్యంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పరివాహక గ్రామాల ప్రజలు, రైతులు పడుతున్న ఇబ్బందులను వెలుగులోకి తేవడానికి అక్టోబరు 26న భువనగిరి ఎమ్మెల్యే కంభం అనిల్‌కుమార్ రెడ్డి ప్రజా చైతన్యయాత్ర చేపట్టారు. ఈ క్రమంలో భువనగిరి పర్యటనకు వచ్చినప్పుడు మూసీ కాలుష్య బాధిత ప్రజలు, రైతులను కలవాల్సిందిగా సీఎం రేవంత్‌ను ఎమ్మెల్యే కోరారు. దీంతో తన పుట్టినరోజు సందర్భంగా యాదాద్రికి వస్తున్న నేపథ్యంలో అనిల్ కుమార్‌రెడ్డి కోరిక మేరకు బాధితులను కలవాలని సీఎం నిర్ణయించారు. అయితే నాగారం నుంచి ఇంద్రపాలనగరం మధ్యలోనిగ్రామాల ప్రజలతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయాలా? లేక సంగెం నుంచి బొల్లంపల్లి వరకు చేపట్టాలా? అన్నదానిపై ఇంకా నిర్ణయానికి రాలేదు. ఏది ఎంచుకున్నా 6-7 కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించాల్సి ఉంటుంది. ఈ మేరకు పాదయాత్ర చేసేందుకే సీఎం ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. సీఎం యాత్ర ఎక్కడ చేపట్టాలన్నది నిర్ణయించేందుకు జిల్లా కాంగ్రెస్ నేతలు మంగళ లేదా బుధవారం భేటీ కానున్నారని, ఒకట్రెండు రోజుల్లో దీనిపై స్పష్టత వస్తుందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా.. యాదాద్రి జిల్లాలో సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హనుమంత్‌రావు, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, యాదగిరిగుట్ట ఆలయ ఈవో భాస్కర్‌రావు, అధికారులు.. కొండపైన ప్రెసిడెన్షియల్ సూట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే వలిగొండ మం డలంలోని సంగెం వద్ద గల మూసీ నది బ్రిడ్జినీ పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లకు సంబంధించి భువనగిరి జోన్ డీసీపీ రాజేశ్‌చంద్ర ఇంద్రపాలనగరం గ్రామాన్ని సందర్శించారు.

ఒక సర్వే నెంబరులో రిజిస్ట్రేషన్లు

- ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు అడ్డుకున్న అధికారులు
- ప్రైవేటు డాక్యుమెంట్ రైటర్ల కనుసన్నల్లో మున్సిపల్ ఇంటి నెంబర్లతో ముమ్మరంగా రిజిస్ట్రేషన్లు?
- నిషేధిత భూములపై స్థిరాస్తి హక్కులను కల్పిస్తున్న సబ్ రిజిస్ట్రార్లు?
- అక్రమ నిర్మాణాను అనుమతిస్తున్న మున్సిపల్ అధికారులు?
- అవినీతి అధికారులపై కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలంటున్న పట్టణ ప్రజలు

7లో..

నెట్స్ లేకుండానే బాస్కెట్‌బాల్ సెలక్షన్స్

- అనుభవజ్ఞులైనప్పటికీ అవగాహన లోపమా...?
- అయోమయంలో కష్టపడుతున్న క్రీడాకారులు
- తుతు మంత్రంగా నిర్వహించి మమ అనిపిస్తున్న ఎస్జీఎఫ్ నిర్వహణ తీరు
- కనీస ఖర్చులు వెచ్చించలేని దుస్థితిలో జిల్లా ఎస్జీఎఫ్
- పర్యవేక్షించని జిల్లా విద్యాశాఖ అధికారి
- తీవ్రంగా నష్టపోతున్న క్రీడాకారులు

4లో..

ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

లోయలో పడిన బస్సు

36 మంది దుర్మరణం

డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లోని అల్మోరా జిల్లాలో మర్చులా సమీపంలో సోమవారం ఉదయం జరిగిన ఘోర ప్రమాదంలో 36 మంది ప్రాణాలు కోల్పోయారు. 42 మంది ప్రయాణికులతో వెళుతున్న బస్సు అదుపు తప్పి లోయలో పడిపోయింది. కిరత్ నుండి రామ్‌నగర్ వెళుతుండగా బస్సు ప్రమాదానికి గురైందని అధికారులు తెలిపారు. ప్రమాద తీవ్రత అధికంగా ఉన్నదని, చాలా మంది ప్రయాణికులు బస్సులో నుండి ఎగిరి కింద పడ్డారని వారు చెప్పారు. సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నదని జిల్లా విపత్తు నిర్వహణ అధికారి వినీత్ పాల్ అన్నారు. బస్సు 150 మీటర్ల లోయలో పడిపోయిందని ఉదయం 8.45 గంటలకు జిల్లా అధికారులకు సమాచారం అందింది. ఆ వెంటనే ధూమల్‌కోట్ నుండి స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందం హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సహాయ కార్యక్రమాలు చేపట్టింది. కాగా ఈ ఘటనకు సంబంధించి కొందరు అధికారులను సస్పెండ్ చేశామని ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ తెలిపారు. మృతుల కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయలు, గాయపడిన వారికి లక్ష రూపాయల చొప్పున పరిహారం ప్రకటించారు. ప్రమాదంపై మెజిస్టీరియల్ విచారణ ప్రారంభించాల్సిందిగా ఆదేశించారు. 'ఇది చాలా విచారకరమైన వార్త. సహాయ, పునరావాస చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించాము. ప్రమాదంలో గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలిస్తున్నారు. అవసరమైతే తీవ్రంగా గాయపడిన వారిని విమానాలలో తరలించాలని ఆదేశించాము' అని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో తెలిపారు.

సర్పంచ్‌లకు బకాయిలు చెల్లిస్తాం

కిషన్ రెడ్డి రక్తంలో తెలంగాణ డిఎన్ఏ లేదు

ఎవరు కాదన్నా కులగణన ఆగదు

నైట్ పార్టీలపై నిషేధం లేదు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సర్పంచ్‌లకు మార్చిలోపు పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ రా ష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరికీ తె లుసు అని, సర్పంచ్‌లు ఓపిక ప ట్టాలని మంత్రి పొన్నం విజ్ఞప్తి చే శారు. సర్పంచ్‌లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాపమే నేడు సర్పంచ్‌ల ఆం దోళన అని, సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణం బిఆర్ఎస్ నాయకులని, నేడు సర్పంచ్‌లకు మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. వంద ఎలుకలు తిన్న పిల్లి మాదిరి బిఆర్ఎస్ నేత లు రాష్ట్రంలో సర్పంచ్‌ల గురించి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాజకీయ పార్టీల ఉచ్చులో సర్పంచ్‌లు పడొద్దని ఆయన తెలిపా రు. సర్పంచ్‌ల బకాయిలకు ప్రభు త్వం గ్యారెంటీ ఇస్తుందని, పొలిటికల్ పార్టీల ట్రాప్‌లో పడొద్దని మంత్రి వారికి సూచించారు. సర్పంచ్‌లకు తమ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.

కిషన్ రెడ్డి రక్తంలో తెలంగాణ డిఎన్ఏ లేదు

కెసిఆర్ సలహాతోనే కిషన్ రెడ్డి బిజెపి అధ్యక్షుడు అయ్యారని కిషన్ రెడ్డి విమర్శలు చేస్తే ఊరుకోవాలా అని మంత్రి పొన్నం ప్రశ్నించారు. తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించే ముందు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ ప్రయోజనాల కోసం ఏం చేశారో చెప్పాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేసింది ఏమిటో కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చెప్పాలని అమరవీరుల స్థూపం వద్దకు చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డి రక్తంలో తెలంగాణ డిఎన్ఏ లేదని, తెలంగాణ డిఎన్ఏ ఉంటే ఈ రాష్ట్రం కోసం ఏదైనా చేసేవారని ఆయన తెలిపారు. వరద నష్టం నివేదికను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు నివేదిక ఇస్తే పది వేల కోట్ల నష్టానికి కేవలం రూ.400 వందల కోట్లు మాత్రమే ఇచ్చారని ఆయన విమర్శించారు. మూసీ పరీవాహక ప్రాంత ప్రజలను బిఆర్ఎస్ రెచ్చగొడుతుందని ఈ రెచ్చగొట్టే కార్యక్రమం ముగిశాక న్యాయం చేయడానికి తాము వెళతామన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పార్టీ కాంగ్రెస్ అయితే శవాల మీద పేలాలు ఏరుకునే పార్టీ బిఆర్ఎస్ అని ఆయన విమర్శించారు.

ఎవరు కాదన్నా కులగణన ఆగదు

మిగతా 7లో..

ఏడాదిలో వందేళ్ల విధ్వంసం!

- రాహుల్.. నిరుద్యోగుల వద్దకు వెళ్లగలరా?
- కాంగ్రెస్ వైఫల్యాలు చిత్రగుప్తుడి చిట్టా
- దోచుకుంటున్న సీఎం, మంత్రులు : కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ వందేళ్ల విధ్వంసానికి గురైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి, గద్దెనెక్కిన తర్వాత ప్రజల గొంతు కోశారని ధ్వజమెత్తారు. తెలంగాణకు వస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇక్కడి పరిస్థితులు తెలుసుకోవాలని ఓ ప్రకటనలో సూచించారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, పోలీసులు, ప్రభుత్వ

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 05-11-2024

పారదర్శికంగా సమగ్ర కుటుంబ సర్వే

జడ్పీ సీఈవో చంద్రశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

ఈనెల ఆరోవ తేదీ నుండి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు పగడ్బందీగా పారదర్శకంగా చేయాలని జెడ్పి సీఈఓ అశ్వరావు పేట నియోజకవర్గం సమగ్ర కుటుంబ సర్వే నోడల్ అధికారి చంద్రశేఖర్ ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో 58 గ్రామాలు ఉన్నాయన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సర్వేను చేయాలని ప్రతిరోజు మధ్యాహ్నం ఒంటి గంట నుండి సర్వే చేయాల న్నారు. ఈనెల 6, 7, 8, తేదీల్లో ఇంటింటికి వెళ్లి కుటుంబాల నిర్ధారణ చేపడతామని. ఆ తర్వాతనే కుటుంబాల సర్వే చేపడతామన్నారు. రోజుకు 10 ఇండ్లను మాత్రమే సర్వే చేస్తారని మొత్తం మూడు వారాల్లో సర్వే ప్రక్రియ పూర్తవుతుందన్నారు. సర్వేకు ప్రజలు, ప్రజాప్రతి నిధులు, సహకరించాలన్నారు. అనంతరం ఎంపీడీవో సమావేశం మందిరంలో సర్వేలో పాల్గొంటున్న మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు సర్వే విధానాన్ని వివరించారు. సర్వేలో ఎలాంటి తప్పులు తడకాలు లేకుండా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేకి అధికారులు ఇంటికి వచ్చే సమయంలో గ్రామస్తులకు తెలిసే విధంగా గ్రామంలో టంకా వేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి ఎంపీడీవో బయ్యారపు అశోక్, మండల విద్యాశాఖ అధికారి ఎం సత్యనారాయణ, డిప్యూటీ తహసిల్దార్ ఎల్ ప్రసన్న, మండల పంచాయతీ అధికారి ఖాన్ , మండల వ్యవసాయ శాఖ అధికారి చటర్జీ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటకృష్ణ, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు

తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థకు పూర్వ వైభవానికి కృషి

- సమన్వయ సమావేశంలో సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి
- సీడ్స్ కార్పొరేషన్ విత్తనాలనే వినియోగించాలని పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా ప్రభుత్వ రంగంలో నెలకొల్పబడిన తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థకు పూర్వ వైభవం చేకూర్చేందుకు అన్ని వర్గాల వారు తమవంతు తోడ్పాటును అందించాలని ఆ సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి కోరారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం విత్తనాభివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘాల చైర్మన్లు, సీఈఓ లతో చైర్మన్ అధ్యక్షతన నిజామాబాద్, కామారెడ్డితో కూడిన ఉమ్మడి జిల్లా సమన్వయ సమావేశం జరిగింది. 2024 -2025 యాసంగి సీజన్ లో విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా రైతులకు ఆయా పంటల సాగుకు అవసరమైన విత్తనాలను సరఫరా చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించి, సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ.., రైతులు అధిక దిగుబడులు సాధించేలా నాణ్యమైన విత్తనాలు అందించాలనే లక్ష్యంతో అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో 1976లో ప్రభుత్వం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థను నెలకొల్పిందని గుర్తు చేశారు. తదనుగుణంగానే నాణ్యమైన విత్తనాలకు విత్తనాభివృద్ధి సంస్థ మారుపేరు అనే నమ్మకాన్ని పొందగలిగిందని అన్నారు. అయితే గత ప్రభుత్వ నిర్లిప్త ధోరణి కారణంగా గడిచిన పదేళ్ల కాలంలో విత్తనాభివృద్ధి సంస్థ తన ప్రభావాన్ని కోల్పోయిందని ఆక్షేపించారు. ప్రైవేట్ కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని, నకిలీ, నాసిరకం విత్తనాలతో అనేక చోట్ల రైతులు మోసపోతూ నష్టాలను చవిచూడాల్సి పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితిని నివారిస్తూ రైతులకు మేలు చేకూర్చేందుకు గాను సహకార సంఘాల ద్వారా విత్తనాభివృద్ధి సంస్థకు సంబంధించిన నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని నిర్ణయించామన్నారు. దీనివల్ల రైతులకు ప్రయోజనం చేకూరడంతో పాటు సహకార సంఘాలకు, విత్తనాభివృద్ధి సంస్థకు కూడా మేలు కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే యాసంగి సీజన్లో సుమారు ఐదున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో పంటలు సాగు చేస్తారని, లక్షా 20 వేల క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయన్నారు. సంస్థ ద్వారా మేలు రకం విత్తనాలను ఉత్పత్తి చేసి, సకాలంలో రైతులకు అందించాలనే తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ లక్ష్యానికి వ్యవసాయ, సహకార శాఖలు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా అందించే విత్తనాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి గ్రామగ్రామాన విస్తృత ప్రచారం నిర్వహిస్తూ రైతులు వీటినే కొనుగోలు చేసేలా అవగాహనను పెంపొందించేలా చొరవ చూపాలని కోరారు. ప్రైవేట్ కంపెనీల విత్తనాలు మొలకెత్తక పెట్టుబడులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇలా జరిగిన సందర్భాల్లో ప్రైవేట్ కంపెనీలు ఎలాంటి బాధ్యత వహించవని అన్నారు. విత్తన చట్టంలో అనేక లొసుగులు నెలకొని ఉండడం వల్లే ప్రైవేట్ కంపెనీలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాయని చైర్మన్ అన్వేష్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విత్తన చట్టంలో సమగ్ర మార్పులు తెచ్చేలా చూస్తామన్నారు. రైతులు ప్రైవేట్ కంపెనీల విత్తనాలను కొని మోసపోవద్దని, విత్తనాభివృద్ధి సంస్థ అందించే నాణ్యమైన విత్తనాలనే వినియోగించాలని హితవు పలికారు. అందరి సహకారంతో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను సీడ్ హబ్ గా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, మాజీ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, సహకార సంఘాల చైర్మన్లు, సీఈఓలు, సీడ్స్ కార్పొరేషన్, ఆగ్రోస్, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో సోమవారం నాడు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను శాసన సభ్యునిగా గెలిచిన అనతికాలంలోనే తుంగతుర్తి నియోజకవర్గంలో పాటు తిరుమలగిరి మండలాన్ని జిల్లా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తాను శాయశక్తుల కృషి చేస్తున్నానన్నారు. ఇటీవల కాలంలో గిరిజన తండాలకు రోడ్లు మంచినీటి సౌకర్యంతో పాటు తిరుమలగిరి మండలంలోని తాటి పాములగ్రామంలో సిసి రోడ్లను మంజూరు చేసి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లాజర్, ఎంపిఓ బిమ్ సింగ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జిమ్మి లాల్, మున్సిపల్ అధ్యక్షుడు పేరాల వీరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు జనార్ధన్, మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య,ఎర్ర నరేష్, పతేపురం సుధాకర్, చెరుకు సోమయ్య, ఎర్ర యాదగిరి, తాటిపాల గ్రామ నాయకులు నాయిని కృష్ణతో పాటు మెతుకు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం

అదనపు కలెక్టర్ ఎస్. కిరణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఎస్. కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. ఇందల్వాయి మండలం సిర్నాపల్లి, ధర్పల్లి మండల కేంద్రంతో పాటు హెూన్నాజీపేట్, సీతాయిపేట్, సిరికొండ, పెద్దవాల్గోట్, గడ్కోల్ తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ పరంగా నెలకొల్పిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సోమవారం సందర్శించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. కాంటా చేసేందుకు సిద్ధంగా ఉంచిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియచేయాలని రైతులకు సూచించారు. కాగా, నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట లారీలలో లోడ్ చేయించి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్ తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచులను ముందస్తు అరెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ సర్పంచుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హైదరాబాదుకు తరలి వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులతోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులను సోమవారం నాడు ముందస్తు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 9 నెలలు కావస్తున్న నేటి వరకు కూడా సర్పంచులు చేసిన అభివృద్ధి పనుల బిల్లులను మంజూరు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే పెండింగ్ బిల్లును వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే తమ పార్టీకి చెందిన సర్పంచ్లను అక్రమంగా అరెస్ట్ చేయిస్తుందని ఆయన అన్నారు. అలాగే రైతుల సంక్షేమం కోసం నిర్మించిన రైతు వేదికలు నిరుపయోగంగా ఉన్నాయని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నేటి వరకు ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఆయన కోరారు. రానున్న కాలంలో సర్పంచ్ల బిల్లును విడుదల చేయని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలు జరగకుండా చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దరావత్ దేవా,రవీందర్ నాయక్, బెడిద కరుణాకర్,జటోత్ రవి, శ్రీను నాయక్, ఆకుల వీరయ్య తో పాటు బిఆర్ఎస్ నాయకులు కందుకూరి బాబు,కారుపోతుల నరేష్, యాకూబ్ నాయక్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఉద్యమకారులకు ఇవ్వాలి

ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ప్రభుత్వ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తానని మాట ఇచ్చిందని. ఆ మాటను ఇప్పుడు నిలబెట్టుకోవాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం (జేఏసీ) నాయకులు కోరారు. సోమవారం జేఏసీ ఆధ్వర్యంలో చంద్రుగొండ రెవెన్యూ కార్యాలయం ఎదురుగా ఉద్యమకారులు నిరసన వ్యక్తం చేసి రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్ కే అక్బర్ బాబాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే త్వరలో ఇవ్వబోయే ఇందిరమ్మ ఇళ్ళ కాలిని లు ఇంటి స్థలం, ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత కింద ఇవ్వాలన్నారు. అలాగే ప్రతి ఉద్యమకారుడికి పింఛన్, స్వాతంత్ర సమరయోధులకు ఇచ్చే విధంగానే తెలంగాణ ఉద్యమకారులకు కూడా అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు గాదె లింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.కె జాఫర్, సంఘం గౌరవ అధ్యక్షులు ఎస్.కె ఉమర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, వరికూటి వెంకట్రావు, సహాయక కార్యదర్శి ఎండి జాకీర్, కార్యవర్గ సభ్యులు రామిశెట్టి సైదయ్య, బి శ్రావణ్ కుమార్, దుంప అర్జున్, ఎల్ రమేష్, బి బద్రు, ఎల్ చిన్న, జి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇల్లు వికలాంగుల కోటా కింద 5 శాతం కేటాయించాలి

జీవిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మూడు బాలాజీ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్న ఇందిరమ్మ ఇల్లు కేటాయింపుల్లో వికలాంగుల కోటా కింద ఐదు శాతం ఇళ్లు కేటాయించాలని గిరిజన విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మూడు బాలాజీ నాయక్ అన్నారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో వికలాంగులతో కలిసి తహ సిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చంద్రుగొండ మండల ంలో అధికంగా గిరిజన గ్రామాలు ఉన్నాయని. అలాంటి గిరిజనులకు ఇండ్లు లేక అవస్థలు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లను నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారిచే కేటాయించాలని. అలాగే వికలాంగులకు ఐదు శాతం కోటా అమలు చేయాలని కోరారు.

మృతి చెందిన కానిస్టేబుల్ సురేష్ కుటుంబానికి ఆర్థిక సాయం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పట్టణానికి చెందిన కానిస్టేబుల్ సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. 22 సివిల్ బ్యాచ్ కు చెందిన మెన్ వుమెన్ బ్యాచ్ తరపున పోలీస్ కానిస్టేబులు రూపాయలు 90000 ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నగదును మృతుని భార్యకు అందజేసినట్లు బ్యాచ్ సభ్యులు తెలిపారు. తోటి మిత్రుని కోల్పోవడం ఎంతో బాధగా ఉందని తమ వంతుగా సహకారాలు అందిస్తున్నామన్నారు. అందరితో కలుపుగోలుగా ఉండే మంచి మిత్రుడు నీ కోల్పోవడం బాధగా ఉందన్నారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో 2002 బ్యాచ్ కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ లు ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

అందించిన జిల్లా జంగమ సమాజ్ కార్యదర్శి గంగప్ప

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సు వాడ నియోజకవర్గం వర్ని మండలం పాత వర్ని గ్రామములో ఒక నిరుపేద కుటుంబం కొక్కొండ వెంకటి ఆకస్మాత్తుగా మరణించడంతో వారి కుటుంబానికి రూ.5,000లు మానవతా దృక్పదంతో ఆర్థిక సహాయం అందించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జంగమ సమాజ్ కార్యదర్శి, వర్ని సొసైటీ డైరెక్టర్ గంగప్ప. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చొక్కం వీరయ్య, వార్డ్ మెంబర్ అనంత్‌రావు, పిల్లి దత్తు,సంపతి చిట్టి తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాన్సువాడలో ఘనంగా బాపు రెడ్డి సార్ సంతాప సభ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ఆర్ అండ్ బి అతిథి గృహంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు బాన్స్ వాడ నియోజకవర్గం బారాస మాజీ ఇంచార్జ్ డాక్టర్ జె.బాపు రెడ్డి ఇటీవల మరణించిన సందర్భంగా సోమవారం తెలంగాణ మలి దశ ఉద్యమకారులు, అభిమానులు, నాయకులు, సార్‌ని స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళ్లు అరిపించుకోవడం జరిగింది. అనంతరం సంతాప సభ నిర్వహించిన బాపు రెడ్డి తెలంగాణ ఉద్యమంలో టిఆర్ఎస్ పార్టీనీ బలోపేతం చేసి తెలంగాణ ఉద్యమానికి ఎంతో తోడ్పాటు అందించి కార్యకర్తలకు ఉద్యమకారులకు బాసటగా నిలిచారాని కొనియాడారు. ఈ కార్యక్రమం నాయకులు ఉద్యమకారులు గుర్తుచేసుకున్నారని తెలంగాణ మలి దశ ఉద్యమ కారుల ఫోరమ్ నాయకులు మన్నె చిన్న సాయిలు తెలిపారు. ఈ కార్యక్రమం లోతెలంగాణ మలి దశ ఉద్యమ కారుల ఫోరమ్ నాయకులు కొత్త కొండ భాస్కర్, మజీద్, మాధవ్ యాదవ్, స్వరూప, కాలువ శ్యాం, ఉడుత గంగాధర్, ఎర్రవటిసాయిబాబా, చందు, మన్నెచిన్నసాయిలు, కృష్ణ, మారుతి, మహేష్, భీం సింగ్, రాజు, తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 05-11-2024

నెట్స్ లేకుండానే బాస్కెట్‌బాల్ సెలక్షన్స్

- అనుభవజ్ఞులైనప్పటికీ అవగాహన లోపమా...?
- అయోమయంలో కష్టపడుతున్న క్రీడాకారులు
- తుతు మంత్రంగా నిర్వహించి మమ అనిపిస్తున్న ఎస్జీఎఫ్ నిర్వహణ తీరు
- కనీస ఖర్చులు వెచ్చించలేని దుస్థితిలో జిల్లా ఎస్జీఎఫ్
- పర్యవేక్షించని జిల్లా విద్యాశాఖ అధికారి
- తీవ్రంగా నష్టపోతున్న క్రీడాకారులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

పాఠశాల స్థాయిలోనే విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహణ తీరు అపహాస్యం పాలవుతుంది. దీనికోసం సీనియారిటీ ప్రాతిపదికన రెండు విద్యాసంవత్సరాల పాటు క్రీడల నిర్వహణ కోసం నిర్వాణ కార్యదర్శిని నియమిస్తారు. ఇదంతా తెలిసిన విషయమే అయినప్పటికీ ఇక్కడ అవగాహన లోపం స్పష్టమవుతుందని చెప్పొచ్చు. తాజాగా ఇటీవల స్థానిక డి ఎస్ ఏ మినీ స్టేడియంలో బాస్కెట్బాల్ ఎంపికల ప్రక్రియ నిలువెత్తు నిదర్శంగా నిలిచింది. ఇతర క్రీడలతో పోలిస్తే బాస్కెట్బాల్ క్రీడలో స్వల్ప సంఖ్యలో ఆసక్తి గల క్రీడాకారులు ఈ క్రీడను ఆడుతుంటారు. వారి ప్రతిభ నైపుణ్యతలను గుర్తించి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపిక చేయడం అనేది స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహణ కమిటీ బాధ్యత. కానీ కొంతమంది క్రీడాకారులు మినహా మిగతా క్రీడాకారులకు దీనిపై పూర్తి అవగాహన లేనట్లే అని స్పష్టమవుతుంది. బాస్కెట్బాల్ ఆటకు బోర్డుకు అమర్చి ఉన్న రింగుకు నెట్ లేకపోవడంతో అటు నిర్నేతలైన శిక్షకులకు, ఇటు క్రీడాకారులకు డిసిషన్ లో సందేహాలు తప్పడం లేదు. ఒక్కరోజు నిర్వహించే ఈ ఎంపిక పోటీలకోసం కనీస పరికరాలు ఉన్నాయా లేదా అని పరిశీలించి పర్యవేక్షించాల్సిన బాధ్యతను మరిచారు. కనీస ఖర్చులు వెచ్చించలేని దుస్థితిలో జిల్లా ఎస్జీఎఫ్ క్రీడల నిర్వహణ కమిటీ ఉందా అని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో పలువురు క్రీడాకారులు తమ నైపుణ్యతను ప్రదర్శించలేని పరిస్థితులు నెలకొంటున్నాయి అనడంలో సందేహం లేదు. దూరం నుంచి విసిరిన బాల్ ఆ రింగ్ లో నుంచి నెట్ ద్వారా బాస్కెట్ పడినట్టు నిర్ధారణ అవుతుంది. ఈ విషయం అక్కడున్న నిర్నేతలందరికీ తెలిసిందే అయినప్పటికీ తూతూ మంత్రంగా ఈ ఎంపికల ప్రక్రియను నిర్వహించేసి మమ అనిపించేస్తున్నారు. ఫలితంగా క్రీడాకారులు నష్టపోతున్నారు అనే విషయాన్ని విస్మరించడం శోచనీయం. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల నిర్వహణ జిల్లా విద్యాశాఖ అధికారి అధ్యక్షతన జరుగుతుంది. అయినప్పటికీ సరైన పర్యవేక్షణ లేక మొలకెత్తే స్థాయిలో ఉన్న క్రీడాకారులు అణిచివేతకు గురవుతున్నారు. కనీస పరికరాలు లేకుండా పద్ధతులు పాటించకుండా క్రీడల నిర్వహణ కొనసాగితే ఇదే పద్ధతి భావితరాల విద్యార్థులైన క్రీడాకారులు ఈ వంకర దారిని అవలంబించక తప్పదనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా నిర్వాణ కమిటీ, సంబంధిత అధికారి పర్యవేక్షించి జిల్లా క్రీడల నిర్వహణ తీరును గాడిలో పెట్టాలని క్రీడాకారుల తల్లిదండ్రులు, క్రీడాభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నిర్వహణకు సంబంధించిన బాధ్యులు దీనికి బాధ్యత వహించాల్సిన అవసరం ఉందంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి పర్యవేక్షించి విద్యార్థులైన భావితరాల భవిష్యత్తు పై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుపుతున్నారు.

40% పెరిగిన వసతి గృహాల డైట్ కాస్మోటిక్ చార్జీలను వినియోగించుకోండి

విద్యార్థి సంఘం నాయకులు శ్రీకాంత్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పరిధిలో గల ఎస్సీ బాలికల వసతి గృహాన్ని తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ సందర్శిస్తూ ప్రభుత్వం 40% పెంచిన కాస్మోటిక్ డైట్ చార్జెస్ ను ప్రతి ఒక్క విద్యార్థి ఉపయిగించు కుంటూ మంచి క్రమశిక్షణతో ఎప్పటికి అప్పుడు తమను తాము మానసికంగా గాను దృఢత్వంగా చదువు విషయంలో ముందుగా రానించాలని ఆడపిల్లలకు స్టేట్ గవర్నమెంట్ సెంట్రల్ గవర్నమెంట్ అన్ని రంగాలలో మంచి అవకాశాలను కలిపిస్తుందని ఇటువంటి అవకాశాలను విద్యార్థిని, విద్యార్థినిలు అందరూ సద్వినియోగం చేసుకుంటూ ఒక ఐఏఎస్, ఐపిఎస్ కావాలంటూ ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ గంగ సుధా మేడంలు పేరెంట్స్ పాల్గొనడం జరిగింది.

పరీక్ష ఫీజు చెల్లించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండల కేంద్రంలోని ఎస్ఆర్ఎన్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న బీఏ, బీకాం, బీఎస్సీ , విద్యార్థులకు పరీక్ష రుసుము నోటిఫికేషన్ పరీక్షల నియంత్రణ అధికారి షేక్ అక్బర్ బాషా, ప్రిన్సిపాల్ వేణుగోపాల స్వామి సమక్షంలో విడుదల చేశారు. పరీక్ష ఫీజును నవంబర్ 8 లోపు చెల్లించాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులు, ఇతర వివరాల కోసం కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

సంగమేశ్వర ఆలయంలో కార్తీకమాస సోమవారం ప్రత్యేక పూజలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సంగమేశ్వర్ చౌరస్తాలో గల అతి పురాతనమైన సంగమేశ్వర ఆలయంలో కార్తీకమాస సోమవారం సందర్భ నీ పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మతం సంగమేశ్వరప్ప ఆధ్వర్యంలో శివునికి జలాభిషేకం, పంచామృత అభిషేకం, భస్మాభిషేకం, చేపట్టి ధూప,దీప, నైవేద్యాలు, అత్యంత భక్తిశ్రద్ధలతో సమర్పించి హారతులు ఇచ్చారు. ఉదయం 3 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు భక్తులు ఆలయాన్ని భారీ సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. మహిళలు దీపదానంచేశారు. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మోగింది. శివ భక్తుల తాకిడి పెరగడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. ఈ కార్యక్రమంలో శివభక్తులు, హిందూ బంధువులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

వల్లభపూర్‌లో 330 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

వల్లభపూర్ గ్రామంలో 330 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. పశువైద్య మరియ పశు వర్ధక ఆధ్వర్యంలో వల్లభ పూర్ గ్రామంలో ,మండల పశువైద్యకారులు డాక్టర్ కిరణ్ దేశ్ పాండే, ఉమమాసాహెర్‌లు, పశువులకు, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలికుంటూ నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భముగా పశులుకలిగిన రైతులకు, ఈ టీకాలపై అవగాహనకల్పించి, పలు సూచనలు చేశారు.పశువులకు ఈ వ్యాది సోకేతే,, పశువులపాల ఉత్పత్తి, పునరోత్పత్తి తగ్గుతుందని పాడి రైతులకు తెలియజేశారు. కార్యక్రమములో హమ్మద్ పాషా వి ఏ,టి.వినిత వియల్ఒ,ఆర్.కల్యాణి టీవీఓ.ఆఫీస్ సబార్డెన్స్ గంగాధర్, శ్యామల, మహేశ్వరీ, పుష్ప,గొపాలమిత్ర సుదీర్, సలీమ్,పాడిపెంపకం దారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్.. ప్రజావాణికి 64 ఫిర్యాదులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 64 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను ట్రైనీ కలెక్టర్ తో పాటు మెప్మా పీ.డీ రాజేందర్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఏ.సీ.పీ కిరణ్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటి కప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని ట్రైనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హత్య చేసిన వారే సానుభూతి తెలుపుతున్నారు

ప్రశాంత్ రెడ్డి తీరుపై మండిపడ్డ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సర్పంచుల సమస్యలపై టిఆర్ఎస్ నాయకులు స్పందించిన విధానం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని, మరి ముఖ్యంగా బాల్కొండ ఎంఎల్ఏ ప్రశాంత్ రెడ్డి సర్పంచుల సమస్యలపై మాట్లాడుతుంటే హత్య చేసిన వారే సానుభూతి తెలుపుతున్నట్టు ఉందని డిసిసి అధ్యక్షుడు, సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రెండు సంవత్సరాలు సర్పంచులకు బిల్లులు ఇవ్వకుండా పెండింగ్లో పెట్టి, ఉద్యమాలు చేసిన సర్పంచులను జైల్లో పెట్టించిన చరిత్ర టిఆర్ఎస్ నాయకులది, కానీ ఇప్పుడు వారు సర్పంచుల సమస్యలపై మాట్లాడడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు వుంది అని మానాల మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. సర్పంచులు ఒక్కసారి ఆలోచించాలని గతంలో మీకు ఇలాంటి ఇబ్బందులు కల్పించిన వారే ఇప్పుడు మీ సమస్యల పట్ల స్పందిస్తున్నారు. మీ డబ్బులు ఆలస్యం కావడానికి కారకులు ఎవరో మీరు ఆలోచించుకోవాలని, కచ్చితంగా సర్పంచుల సమస్యలపై ప్రభుత్వం ముందుకు వస్తుందని, గతంలో ఏడు లక్షల కోట్ల అప్పుతో పాటు 60 వేల కోట్ల బకాయిలను మిగిలిచిన ఘనత టిఆర్ఎస్ పార్టీదని అందులో సర్పంచ్ల బిల్లులు, కాంట్రాక్టర్ల బిల్లులు, ఎంపీటీసీలకు ఇచ్చిన నిధులు, ఫీజు రియంబర్స్మెంట్, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి లాంటి ఎన్నో బకాయిలను పెండింగ్ లో పెట్టిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఐదు, ఆరు నెలలోనే కొద్ది కొద్దిగా పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లిస్తుందని, కానీ సర్పంచ్ల సమస్యలకు కారకులైన వారే ఈరోజు వారి సమస్యల గురించి మాట్లాడడామనేది వారి అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. ఆరోజు టిఆర్ఎస్ ప్రభుత్వ సమయంలో సర్పంచులు తమ ఆస్తులు అమ్మి ప్రజలకు మంచి పనులు చేశారు కానీ అప్పటి పాలకులకు అది కనబడలేదని అందుకే మీ బకాయిలు చెల్లించలేదని కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వానికి మీ సమస్య పట్ల అవగాహన ఉందని, సర్పంచుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందని, సర్పంచు సమస్యలకు కారకులు ఎవరు అనేది ఒక్కసారి సర్పంచులు ఆలోచన చేసుకోవాలని, సర్పంచ్ లకు రావాల్సిన బిల్లులు పెండింగ్ పెట్టిన ప్రశాంత్ రెడ్డి వాస్తవాలను తెలపాలని, కాంగ్రెస్ ప్రభత్వాన్ని త్వం వద్ద సర్పంచుల బిల్లులు చెల్లించే ప్రణాళిక వుందన్నారు.

జాతీయస్థాయి వాలీబాల్ ఛాంపియన్షిప్ కు మగ్గిడి విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జాతీయస్థాయి వాలీబాల్ ఛాంపియన్షిప్ పోటీలకు మగ్గిడి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మధు తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా ఇటీవల గోదావరిఖనిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి అంతర్ పాఠశాలల అండర్ 17 వాలీబాల్ ఛాంపియన్షిప్ లో మగ్గిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు హిమ తేజ, శ్రీనిధి అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. దీంతో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. ఎంపికైన తెలంగాణ రాష్ట్ర జట్టు ఈనెల 6 నుంచి 10 వరకు ఉత్తరప్రదేశ్ లోని బరేలిలో జరిగే జాతీయస్థాయి అండర్ 17 వాలీబాల్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రభాప్రధానోపాధ్యాయురాలు హరిత గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ నరసయ్య తదితరులు ఎంపికైన క్రీడాకారులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి హాకీ టోర్నీకి హర్షిత్, రవిత్రయని

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్ కు కల్లెడ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు హర్షిత్ రెడ్డి, రవిత్రయని ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ పి. సురేందర్ తెలిపారు. ఈనెల 1న నిర్వహించిన నిజామాబాదు, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ హాకీ సెలక్షన్స్ లో కన్నడ జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన క్రీడాకారులు బాలుర విభాగంలో పి. హర్షిత్ రెడ్డి, బాలికల విభాగంలో కే. రవిత్రయని ఎందుకయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను, అందుకు ప్రోత్సహించిన ఫిజికల్ డైరెక్టర్ పింజ సురేందర్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్సార్ నాగరాజు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రవిప్రసాద్, లింగయ్య, సునీల్ రావు, పవన్, అరునోదయ, సునీత, సురేఖ, రామశర్మ, సాగర్, నాగభూషణం, శ్రీవేణి, గ్రామ వీడీసీ సభ్యులు, గ్రామ ప్రతినిధులు అభినందించారు. ఎంపికైన హర్షిత్ రెడ్డి నవంబర్ 5, 6, 7తేదీలలో సంగారెడ్డిలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి బాయ్స్ హాకీ పోటీలలో ఉమ్మడి నిజాంబాద్ జిల్లా జట్టు తరుపున పాల్గొంటున్నాడని, త్వరలో నిజాంబాద్ జిల్లాలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ గర్ల్స్ హాకీ టోర్నమెంట్లో రవిత్రయని పాల్గొంటుందని తెలిపారు.

తెలంగాణ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యుడు రఘురాం, తే.యు ఇంచార్జ్ రెహమాన్

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ / డిచ్పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీకి నూతనంగా నియమించబడిన వైస్ ఛాన్సలర్ యాదగిరి రావు ను కలిసి వినతిపత్రం అందజేశారు. గత అధికారుల మాదిరిగా కాకుండా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని వీసీని కోరారు. ఇందులో భాగంగా పలు డిమాండ్లను చేస్తూ ప్రస్తావించారు. అందులోని అంశాలలో మెస్ ఫీజు డిపాజిట్లను ఎత్తివేయాలని, గత పాలక మండలి తీసుకున్న నిర్ణయాలను పునః సమీక్షించాలని, యూనివర్సిటీలో విద్యార్థినిలకు సరైన హాస్టల్ సదుపాయం లేవని, నూతన హాస్టల్ భవనాలను నిర్మించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, యూనివర్సిటీలో ఖాళీగా వున్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని పలు డిమాండ్లు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుషాల్, సాయి, అజయ్, నవీన్, క్రిష్ణ, చందు, సంజీవ్ , జవహర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

కొడుకు కోడలు గొడవలతో మహిళ ఆత్మ హత్య

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

కొడుకుకోడలు గొడవలతో మహిళ ఆత్మహత్య చేసికున్న ఘటన వెలుగు చూసింది.మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపినప్రకారం వివరాలు ఇలాఉన్నాయి. ముల్లంగి గ్రామానికిచెంది గంగామణి 52 సంవత్సరాలమహిళ, తనకొడుకు కోడలు సంసారవిషయంలో, తరుచు గొడవలు జరిగేవి. ఇట్టివిషయమై, ఎవరులేని సమయంలో, ఇంటిలోని దులానికి, నవార తాడుతో, ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని, మృతురాలి భర్త గంగాధర్ పిర్యాదు మేరకు, కేసు నమోదు చేసుకొని,దర్యాప్తు చేపడుతున్నామని ఎస్ ఐ రాజాజశేఖర్ తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 05-11-2024

కరెన్సీ పై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలి

సాధన సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జేరిపోతుల పరశురామ్

డిసెంబర్ 3న చలో ఢిల్లీ జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇండియన్ కరెన్సీ పై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోలు ముద్రించాలని సాధన సమితి జాతీయాధ్యక్షుడు డాక్టర్ జరిపోతుల పరశురాం అన్నారు. ఆర్బిఐ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ నాడు ఆయన లేకుంటే నేడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదు అందుకని అన్నారు. సోమవారం నిజాంబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించగా ఈ సందర్భంగా పరశురామ్ మాట్లాడుతూ 1921లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు 1923లో బి.ఆర్ అంబేద్కర్ సగటు మనిషి వ్యక్తి కోణంలో నుంచి ఆర్థిక కోణాన్ని దృష్టిలో ఉంచుకొని "రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం" అనే పుస్తకాన్ని రాసి హిల్టాన్ యాంగ్ కమిషన్, రాయల్ కమిషన్, సైమన్ కమిషన్ కు ఇవ్వడం వల్ల ఇది వాస్తవం అని గ్రహించి 1935 ఏప్రిల్ 1న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు జరిగిందంటే అది కేవలం అంబేద్కర్ కృషి వల్లనే జరగిందన్నారు. అందుకే కరెన్సీ నోట్లపై భీంరావు ఫోటోను ముద్రించాలని ఢిల్లీలో డిసెంబర్ 3, 4, 5 తేదీలలో ఢిల్లీ జంతర్ మంతర్ లో మహాధర్నా చేపట్టడం జరుగుతుందని, ఐతే అట్టి ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి సలహాదారులు ముంబై నేత మూలనివాసి మాలజీ, చక్రాల నాగమణి పద్మశాలి, పి. స్వప్న, కాపు శంకరవ్వ, ఎ.వై.ఎస్ జిల్లా అధ్యక్షుడు డి. ఎల్. మాలజీ, మహానాడు జిల్లా అధ్యక్షులు సక్కి విజయ కుమార్, ఎ.వై.ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సౌడ జయరాజు, జిన్నా జనార్ధన్, మున్నూరు కాపు సంఘం నేత కళ్లెం భోజన్న, జిన్నా జనార్దన్, భీంఆర్మీ నేత ఎస్. గంగప్రసాద్ రజక, జాంభవ చమార్, సతీష్ మహారాజ్, జర్నలిస్ట్ మామిడి రాజు పాల్గొన్నారు.

అంధకారంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభ్యాసం

- ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు నిలయంగా మారాయి
- ఇంటర్నేషనల్ విద్యావిధానం అందిస్తామన్నా రేవంత్ సర్కార్ కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడంలో విఫలం అయింది
- అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల విద్యాభ్యాసం పూర్తిగా అంధకారంలో కూరుకుపోయిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కమిషన్ల పైన, కాంట్రాక్టర్లపై, ఉన్న ప్రేమ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పైన లేదన్నారు. పెండింగ్ లో ఉన్న మిడ్డే మిల్స్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేసారు. కోటగల్లి ప్రభుత్వ బాలికల హై స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతు ప్రభుత్వాలు మారుతున్నా ప్రభుత్వ పాఠశాలల దుస్థితి మారడం లేదని అన్నారు. నిజామాబాదు అర్బన్ లో కోటగల్లీ గర్ల్స్ హై స్కూల్ అంటే ఒకప్పుడు మంచి పేరుందని కానీ ఇప్పుడు పాఠశాలలో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి అని అన్నారు. విద్యార్థుల తరగతి గదులలో కనీసం లైట్స్ కూడా లేవని విద్యార్థులు చీకటిలో విద్యను అభ్యశించాల్సిన పరిస్థితి ఉందన్నారు. తరగతి గోడలు నేర్రెలు బాసిన పరిస్థితి ఉందని అవి ఎప్పుడు కూలిపోతాయో అనే భయంలో విద్యార్థులు ఉన్నారని అన్నారు. దాదాపు ఏడువందల సంఖ్య ఉన్న పాఠశాలలో కేవలం ఆరు టాయిలెట్స్ ఉండటం దారుణం అన్నారు. తరగతి గదులకు కిటికీలు సరిగా లేనందున కోతుల బెడదా ఉన్నట్లు విద్యార్థులు తెలిపారన్నారు. గతంలో స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఒక విద్యార్థిని చనిపోయిందని, ప్రస్తుతం కూడా కరెంటు వైర్లు వేలాడటం పై అధికారులపై మండిపడ్డారు వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. తరగతి టీచర్స్ ఇష్టరాజ్యాంగ సెలవులు తీసుకోవడం, తరగతి గదుల్లో లేకపోవడం పిల్లల హాజరు పట్టిక రెండు రోజుల నుంచి హాజరు వేయకపోవడం పై మండిపడ్డారు. మధ్యాహ్న భోజనం మేను ప్రకారం పెట్టడం లేదని, సోమవారం విద్యార్థులకు గుడ్డు, సాంబర్ పెట్టాల్సింది పెట్టకుండా అడిగితె మెస్ బిల్లులు రావడం లేదనడం పై ఎమ్మెల్యే సీరియస్ అయ్యారు. జిల్లా విద్యాధికారి ఏసీ రూమ్ కి పరిమితం కాకుండా జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు సందర్శించి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కాంట్రాక్టర్ల పైన, అధికార పార్టీ నాయకుల పైన ఉన్న ప్రేమ పేద విద్యార్థుల పట్ల లేదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం మన ఊరు మన బడి అని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలలు అని ఇంటర్నేషనల్ స్కూల్ విద్యావిధానం అందిస్తాం అని గొప్పలు పలికి కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మిడ్డే మిల్స్ కింద ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు బిల్స్ చెల్లిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది, పదోతరగతి విద్యార్థులకు కూడా బిల్స్ చెల్లించలేక బకాయిలతో కాంట్రాక్టర్లు నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించలేక పోతున్నారని వాపోయారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న మిడ్డే మిల్స్ బిల్స్ చెల్లించాలని డిమాండ్ చేసారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సాయ రెడ్డి, ఉపాధ్యాయులు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షు లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు మఠం పవన్, మరవర్ కృష్ణ, బాబీసింగ్, పల్నాటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం

నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఎర్రోళ్ల సురేష్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ బిసి గ్రాడ్యుయేట్స్ ఫోరం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా వేల్పూర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల సురేష్ ను నియమిస్తున్నట్లు తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు అబ్బగోని అశోక్ గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తెలంగాణలో రోజురోజుకు బిసి నిరుద్యోగ సమస్య పెరుగుతుందని, డిగ్రీ పట్టాలు పుచ్చుకొని ఎటువంటి ఆదాయం లేకుండా ఉపాధి లేకుండా, ఉద్యోగాలు లేకుండా జీవనం సాగిస్తున్నార న్నారు. అబ్బగొనీ అశోక్ గౌడ్ ఆదేశాల మేరకు నిరంతరం నిరుద్యోగుల కోసం పోరాడు తానని సురేష్ తెలియజేశారు. పట్టభద్రులు ఈ నెల 6 వరకు ఎమ్మెల్సీ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. అశోక్ గౌడ్ బీసీల అనేక ఉద్యమాలు చేసిన బిసీ ఉద్యమ నాయకులు, తెలంగాణ ఉద్యమ నాయకుడు, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరం ఏర్పాటు చేసిన అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో పనిచేస్తున్నందుకు గర్వంగా ఉందని సురేష్ అన్నారు.

టీఎన్జీవో జిల్లా అధ్యక్షునిగా నాశెట్టి సుమన్ కుమార్

రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో బాధ్యతలు అప్పగింత

సుదీర్ఘకాలంగా పనిచేసిన అలుక కిషన్ కు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షునిగా నాశెట్టి సుమన్ కుమార్ కో ఆప్షన్ పద్ధతిన ఎన్నికయ్యారు. ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఆదేశానుసారం టీఎన్జీవో కేంద్ర సంఘ కార్యాలయం నాంపల్లి హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన నిజామాబాద్ టిఎన్జీవో అత్యవసర జిల్లా కార్యవర్గ సమావేశంలో టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని సమక్షంలో జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల ఖాళీ ఏర్పడిన టీఎన్జీవో జిల్లా అధ్యక్ష పదవిని కో ఆప్షన్ పద్ధతిన ఎన్నుకునేందుకు ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీజీవో అధ్యక్షుడు అలుక కిషన్ సుదీర్ఘ అనుభవంతో కూడిన సూచనల మేరకు టీఎన్జీవో కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన టీఎన్జీవో అత్యవసర జిల్లా కార్యవర్గ సమావేశంలో సుదీర్ఘ చర్చలు జరిపిన అనంతరం, టీఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ ను టిఎన్జీవో జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా అంగీకరించి కో ఆప్షన్ పద్ధతిన ఎన్నుకోగా టీఎన్జీవో నియమావళి ప్రకారం జిల్లా సహాధ్యక్షునిగా ఉన్న శ పెద్దోళ్ల నాగరాజు, నూతన టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ ను కో ఆప్షన్ పద్ధతిన ఎన్నుకుంటున్నట్టు ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర సంఘ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని, కో ఆప్షన్ నియామక పత్రాన్ని నూతనంగా ఎన్నికైన నాశెట్టి సుమన్ కుమార్ కు అందజేశారు. అనంతరం సుదీర్ఘ కాలం పాటు టీఎన్జీవో జిల్లా అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు చేపట్టి ఇటీవలే పదోన్నతి పై వెళ్తున్న సందర్భంగా, టీఎన్జీవో జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేసి నేడు టీజీవో జిల్లా అధ్యక్షునిగా కొనసాగింపబడుతున్న అలుక కిషన్ కు టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ముజీబ్ హుసేని సమక్షంలో టీఎన్జీవో జిల్లా కార్యవర్గంచే ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి శాలువాతో ఘనంగా సన్మానించి, గజమాలతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. టీఎన్జీవో ప్రయాణంలో అందజేసిన సేవలను కొనియాడుతూ... హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తదనంతరం టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా కార్యవర్గం పక్షాన టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి శముజీబ్ హుసేని శాలువాతో ఘనంగా సన్మానించి, గజమాలతో సత్కరించి, ఆత్మీయ జ్ఞాపికను అందజేసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసి ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, నిజామాబాద్ జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్, టీఎన్జీవో కేంద్ర బాధ్యులు గైని గంగారం, శ్రీ పోల శ్రీనివాస్, మచ్చకూరి సతీష్, జిల్లా సహాధ్యక్షుడు చిట్టి నారాయణ రెడ్డి, టీఎన్జీవో సలహాదారులు ఆకుల ప్రసాద్, టీఎన్జీవో అన్ని యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్యని పరామర్శించిన పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్యని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ .తిమ్మినేని పాలెం గ్రామంలోపూర్ణయ్య నివాసం నందు పూర్ణయ్య ని పరామర్శించి, వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో మం డల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర రావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నీబోయిన గోపి,మండల కిసాన్ సెల్ కొప్పుల గోవిందరావు, చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, నెల్లూరు కోటేశ్వరావు, గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ అబ్దుల్ నబీ, దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, గ్రామశాఖ తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర ప్రభుత్వం సాకారంతో ఉచిత చేప పిల్లలు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలం నేరడ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు మత్స్యశాఖ సొసైటీ వారికి ఉచితంగా చేప పిల్లలు పంపిణీ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు ,పులిపాటి వీరభద్ర ,పులిపాటి బాబు, మట్టా రవి, మట్టా మల్లయ్య, పులిపాటి శేషగిరి ,పులిపాటి శ్రీను, షేక్ దస్తగిరి ,మట్టా నరసింహారావు ,బండి నాగేష్, అన్నపురెడ్డి గురవయ్య, మట్టా ఉపేందర్ ,మత్స్యశాఖ సిబ్బంది భాను ప్రసాద్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నాగులవంచలో ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల లో నాగులవంచ గ్రామంలో 11 మంది ఎనిమిరేటర్స్ తో జరుగుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం లో గ్రామస్తులందరూ సర్వే బృందాలకు సహకరించాలని గ్రామ కార్యదర్శి బుద్దె చిరంజీవి తెలిపారు.

జాన్కంపేట్ లో వృద్ధురాలు అదృశ్యం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ చెందిన ఓ వృద్ధురాలు గతనెల 11నుండి కనబడడం లేదని ఎడపల్లి పోలీసులు తెలిపారు...వివరాలిలా ఉన్నాయి...ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన 77సంవత్సరాల వయసు గల వంకడి లాలూ బాయి అనే వృద్ధురాలు గతనెల 11న ఇంటి నుండి బయటకు వెళ్లిందని,సోమవారం వరకు ఇంటికి తిరిగి రాలేదు.బంధువుల ఇండ్లలో వెతికిన జాడ లేకపోవడంతో సోమవారం వంకడి లాలూబాయి కూతురు లక్ష్మీ ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేసారు.మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.

చింతకాని సొసైటీ ఆధ్వర్యంలో పంట రుణాలు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సొసైటీ రైతు సోదరులకు పంట రుణాలు పంపిణీ చేయడం జరిగింది. మొత్తం 59.22 లక్షల రూపాయల మొత్తాన్ని రైతు సోదరులకు ఈరోజు అందజేయడం జరిగింది. రుణాలు పొందిన రైతులు సొసైటీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆనందం వ్యక్తం చేశారు. సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు కావలసిన ఎరువులు, వ్యవసాయ పరికరాలు రైతులకు అందుబాటులో ఎలాంటి లోటు లేకుండ సొసైటీ నిల్వలు ఏర్పాటు చేయడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశంతో చింతకాని సొసైటీ ఆధ్వర్యంలో చింతకాని, నాగిలిగొండ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంజరిగింది. వరి ధాన్యం దొడ్డు రకాలు ఒక క్వింటాకు రూ. 2320 /-, మరియు సన్న రకం ధాన్యం ఒక క్వింటాకు రాష్ట్ర ప్రభుత్వం వారి బోనస్ తో కలిపి రూ.2820/- చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుంది. రైతులు తాము పండించిన వరి ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించి సరియైన ధర పొందవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు శ్రీ కొండపల్లి శేఖర్ రెడ్డి , ఉపాధ్యక్షులు మాదిని రవి ,పాలకవర్గ సభ్యులు జల్లి కుమారి ,ఇలారపు బాబు, కార్యదర్శి మారగని శ్రీనివాసరావు , పెద్దలు వేముల నరసయ్య , సంఘ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రాష్ట్రంలోని కార్మికులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం మండల పరిధిలోని పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో ఐఎన్టీయూసీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టి విక్రమార్క సారధ్యంలో రాష్ట్రంలోని కార్మికుల అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్మిక చట్టాలను అమల్లోకి తీసుకు వచ్చిందని తెలియజేశారు. పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ లో ఎగుమతులు, దిగుమతుల స్టాక్ పాయింట్ ఏర్పడనున్న నేపథ్యంలో స్థానికులకు అవకాశం కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. మండలంలోని హమాలి కార్మికులకు న్యాయం జరిగేలా జిల్లా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. పనిచేసే హమాలీ కార్మికులు మాత్రమే కల్పించేందుకు మండల కాంగ్రెస్ నాయకులు ఐఎన్టీయూసీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఐక్యతతో పనిచేసి సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. వివిధ కార్మిక సంఘాల నుండి 400 మంది కార్మికులు ఐఎన్టీయూసీ లో చేరడం ఆనందంగా ఉందన్నారు. అంతకుముందు మండల కాంగ్రెస్ నాయకులు, ఐఎన్టీయూసీ నాయకులతో కలిసి పువ్వాళ దుర్గాప్రసాద్ ఐ ఎన్ టి యు సి జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ పందిళ్ళపల్లి హమాలి యూనియన్ మేస్త్రి మిరియాల నరసింహారావు డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళను సభ్యులతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని శ్రీనివాసరావు,బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఐ ఎన్ టి యు సి గౌరవ అధ్యక్షులు తిరుపతి గోవిందరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం మండల కాంగ్రెస్ నాయకులు కూరపాటి కిషోర్, కొప్పల గోవిందరావు, బందెల నాగార్జున, కన్నెబోయిన గోపి, మడుపల్లి భాస్కర్, పాలకుర్తి నాగేశ్వరరావు, మద్దినేని రమేష్ ,వంగూరి రమేష్ , తూము కోటేశ్వరరావు, గాదే రామారావు ,పోతురాజు శ్రీను, నెల్లూరు కోటి, కూరపాటి రాము తూము అంజయ్య , ఉసికెల లక్ష్మీనారాయణ, వంగూరి రమేష్, తూము కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 05-11-2024

6 నుండి 26 వరకు జరిగే కులగణనను విజయవంతం చేయండి

అన్ని కులాల ప్రజలు కులగనలలో పాల్గొని తమ తమ అభ్యర్థనలను తెలియజేయండి

టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

సెప్టెంబర్ 6 నుండి 26 వ తారీఖు వరకు జరగబోయే సమగ్ర కుల గణన విజయవంతం చేయాలని టి పి సి సి ఎస్టీసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వెంకట్ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ... ఏఐసీసీ జాతీయ నాయకులు, పార్లమెంటరీ పక్ష నేత, రాహుల్ గాంధీ గారి సంగారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సమగ్ర కుల గణన చేపడతామన్న హామీ మేరకు, తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం జరగబోయే సమగ్ర కుల గణన ను మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్, పార్లమెంట్ సభ్యులు, పోరిక బలరాం నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లాలో ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణలో కుల గణనా కొనసాగుతుందని అన్నారు. తెలంగాణలో ఉన్న గిరిజన లంబాడీలు, కోయలు, చెంచులు, ఎరుకల, యానాది ఇంకా ఇతర గిరిజన తెగలు విధిగా కులగణలలో పాల్గొని వచ్చినటువంటి అధికారులకు పక్కా తమ సమాచారాన్ని తమ కుటుంబ ఆర్థిక, సామాజిక స్థితిగతులను తెలియజేయాలన్నారు. నిరీక్షరాశులు అయినటువంటి, గిరిజన తెగలను వివిధ గిరిజన సంఘాలు, తండాలలో గూడేలలో తిరుగుతూ వారిని చైతన్య పరచాల్సిందిగా గుగులోత్ వెంకట్ నాయక్ గిరిజన సంఘాల ప్రతినిధులను కోరారు.

కులగణ సర్వే నుంచి అంగన్వాడీ ఉద్యోగులను మినహాయించాలి

పని భారాన్ని తగ్గించండి..

సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్

మినీ నుంచి మెయిన్ అయిన అంగన్వాడి టీచర్లకు 5 నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

జిల్లాలో ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కులగనన సర్వే నుంచి అంగన్వాడీలను మినహాయించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. అంగన్వాడి సమస్యల పైన కులగన సర్వే నుంచి అంగన్వాడి ఉద్యోగులను మినయించాలని మినీ నుంచి మెయిన్ టీచర్ గా మారిన బకాయి వేతనాలను చెల్లించాలని కలెక్టర్ కార్యాలయంలో ఏవో గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవగంగు స్వర్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక పోరాటాల ఫలితంగా మినీ అంగన్వాడీ టీచర్ ను 2024 జనవరి 1 నుంచి మెయిన్ మా బడీ టీచర్స్ గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో 4 వేల మంది అంగన్వాడీ టీచర్స్ మా బతుకులు ఇప్పటికైనా బాగుపడే అవకాశం లభించిందని, వెట్టి చాకిరీ నుంచి విముక్తి అయ్యామని, పెరిగిన వేతనం ఆర్థికంగా కుటుంబ అవసరాలకు ఎంతగానో తోడ్పడుతుందని సంతోషపడ్డారన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల వీరికి నిరాశే మిగిలిందని అన్నారు. మార్చి, ఏప్రిల్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ 5 నెలల వేతనాలు పాత పద్ధతిలో సగం వేతనాలే చెల్లించారు. ఈ సమస్యను పరిష్కరించాలని అనేకసార్లు అధికారులకు, ఐసీడీఎస్ మంత్రికి వినతి పత్రాలు ఇచ్చినా నేటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఎందుకు ఈ సమస్య పరిష్కారం కావడం లేదని అధికారులను అడిగితే ఆర్థిక శాఖ ట్రెజరీలో ఈ నాలుగు వేల మందిని మెయిన్ టీచర్స్ గా గుర్తించినట్లు అప్డేట్ కాలేదని అధికారులు చెప్తున్నారన్నారు. దీంతో ఈ నాలుగు వేల మంది అంగన్వాడీ టీచర్స్ తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని మెయిన్ టీచర్స్ గుర్తించిందా..? లేక మోసం చేసిందా..? అని అనేక అనుమానాలు వీరిలో వ్యక్తం అవుతున్నాయన్నారు. నిజంగా మెయిన్ టీచర్స్ గా గుర్తిస్తే పూర్తి వేతనం ఇవ్వాలి కదా..? ట్రెజరీలో అప్డేట్ చేయాలి కదా..? ఈ సమస్యలు రాకుండా చూడాలి కదా..? ఈ సమస్యలు ఇంకా వస్తున్నాయంటే నెలల తరబడి పరిష్కారం కాకుండా కొనసాగుతున్నాయంటే రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని మెయిన్ టీచర్స్ గా గుర్తించకుండా మోసం చేస్తుందని, మా ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడిందని ఈ నాలుగు వేల మంది తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సగం వేతనాలతో కుటుంబాన్ని పోషించలేక వీళ్ళు కన్నీరు మున్నీరు అవుతున్నారు. కుటుంబ అవసరాల కోసం అప్పులు చేసి బతకాల్సిన పరిస్థితికి వీరందరూ నెట్టబడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. పై సమస్యలతో పాటు వీళ్ళందరికీ రాష్ట్ర ప్రభుత్వం హెల్పర్లన్ను కూడా నియమించాలని, వీరిని మెయిన్ టీచర్సా గుర్తించి పది నెలలు గడుస్తున్న ఈ అంశం పైన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించడం లేదన్నారు. దీనివల్ల హెల్పర్, టీచర్ రెండు పనులు వీళ్ళు ఒక్కరే చేయడం వల్ల తీవ్రమైన పని భారంతో వీళ్లు కొట్టుమిట్టాడుతున్నారని వివరిం చారు. పూర్తి వేతనం రాకపోవడంతో పాటు హెల్పర్ లేకపోవ డం వల్ల వీళ్ళ బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని, వీటితోపాటు రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలలో గత 14, 15 సంవత్సరాల నుండి ఖాళీ పోస్టులు రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయడం లేదన్నా రు. దీనివల్ల ఐసిడిఎస్ సేవలన్నీ అస్తవ్యస్తంగా మారుతున్నా యని, సంవత్సరాల తరబడి ఇద్దరి పని ఒక్కరే చేయడం వల్ల తీవ్రమైన పని భారంతో అంగన్వాడీ ఉద్యోగులు కునారిల్లుతున్న పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కావున పై సమస్యలు పరిశీలి ంచి, వెంటనే పరిష్కారం చేయాలని కోరుతు కులగణన సర్వే నుంచు మినహాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నన్నేసాబ్, వాణి, రాజ్యలక్ష్మి, యమునా, మంజుల, భాగ్య, జయంతి తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలకు లోబడి లక్ష్యాలను పూర్తిచేసి, సిఎంఆర్, పాటించాలి

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ

క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులు

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత అధికారులతో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లతో ధాన్యం కొనుగొల్లపై సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు జిల్లాలో రైస్ మిల్లర్లు, మిల్లులను నిర్వహించాలని, నిర్దేశించిన ప్రకారం బ్యాంకులకు ఒప్పందాలు సమర్పించాలని, సీఎంఆర్ డెలివరీ అయిన తర్వాత లారీలను వెంటనే పంపాలని ధాన్యం కొనుగోలు అనంతరం దిగుమతి నివేదికలను వెంటనే సమర్పించాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన లక్ష్యాలను సకాలంలో మిల్లర్లు పూర్తి చేయాలన్నారు, ఏ,బి, రిజిస్టర్లు మెయింటైన్ చేయాలని, ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు. అనంతరం మండల స్థాయిలో తహసిల్దార్లు, ఎంపీడీవోలు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలతో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి కేంద్రాలలో అన్ని వసతులు కల్పిస్తూ సన్న రకాలు, దొడ్డు రకాలు, కేంద్రాలలో మ్యాచ్చర్, చూసి ధాన్యం స్వీకరించాలని, రైతుల యొక్క బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్, తదితర అంశాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, ధాన్యం రవాణా వ్యవస్థలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటికే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ప్రతిరోజు నివేదికలు సమర్పించాలని ఏలాంటి సమస్యలు ఏర్పడిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి పరిష్కరించాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, సహకార శాఖ, గిరిజన కార్పొరేషన్, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి అన్ని విభాగాలు కలిసి పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అంబరీష్, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఏఓ విజయనిర్మల, మండలాల నుండి తాసిల్దారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి చరిత్రలో చిరస్థాయిగా విటి అబ్రహం

అబ్రహంకు ఘన నివాళులు అర్పించిన ఏఐటీయూసీ శ్రేణులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి కార్మికుల చరిత్రలో విటి అబ్రహం పేరు చిర స్థాయిగా నిలిచిపోతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసవి సీతారామయ్య తెలిపారు. సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దివంగత కార్మిక నేత విటి అబ్రహం 41వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏరియాలోని కేకే 5 గని, కేకే ఓసిపి, ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్స్ లో నిర్వహించిన అబ్రహం వర్ధంతి కార్యక్రమాల్లో ఘనంగా కార్మికులు, యూనియన్ నాయకులు అబ్రహం చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా నిర్వహించగా, యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథిగా హాజరై, అబ్రహం చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ, విటి అబ్రహం కేరళ రాష్ట్రంలో పుట్టి, జార□ండ్ రాష్ట్రంలో అండర్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో యాజమాన్యం కార్మికులపై అణిచివేత ధోరణిని, కార్మికులను బానిసలుగా చూడటాన్ని నిరసిస్తూ, యాజమాన్యంతో పోరాడి, విధులకు రాజీనామా చేశారని అనంతరం ఉద్యోగ రీత్యా పట్టణానికి వచ్చి, ఏఐటీయూసీ కార్యాలయంలో టైపిస్టుగా చేరి, కార్మికులకు చేరువై, కార్మికుల సమస్యలు పరిష్కరిస్తూ, అంచలంచెలుగా ఏఐటీయూసీ కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికై, పేద ప్రజల భూములను లాక్కున్న భూస్వాములకు ఎదురు తిరిగి భూములు ఇప్పిచ్చిన ఘనత అబ్రహం దని కార్మిక వర్గానికి చేసిన సేవలను కొనియాడారు. ఆబ్రహం లాంటి నాయకులు ఉంటే తమ ఆటలు సాగవని భూస్వాముల గుండాలు, నక్సలైట్ల ముసుగులో నవంబర్ 4,1984న పట్టణంలోని రామన్ కాలనీలోని అబ్రహం ఇంట్లో భోజనం చేస్తున్న సమయంలో గొడ్డళ్ళు,కత్తులతో దాడి చేసి, హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు అబ్రహం హత్యను నిరసిస్తూ, కార్మిక వర్గం కన్నెర్ర చేసి, సింగరేణిలో సమ్మెను సైతం చేసిందని గుర్తు చేశారు. కార్మికులు మంచి కార్మిక నేతను కోల్పోయామని ఇప్పటికీ కార్మిక వర్గం బాదపడుతుందని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం,సాధించిన హక్కులను కార్మికులు గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో శైలేంద్ర సత్యనారాయణ, భీమనాథుని సుదర్శన్, కంది శ్రీనివాస్, సోమిశెట్టి రాజేశం, పెద్దపల్లి బానయ్య, సత్యనారాయణ, ఆంటోనీ దినేష్, ఆర్నకొండ ఆంజనేయులు, రాజేష్ యాదవ్,కోటయ్య, పొన్నం శ్రీనివాస్, టేకుమట్ల తిరుపతి, పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, గొల్ల శ్రీనివాస్, సిహెచ్పి శర్మ, మర్రి కుమార్,కే ఓదెలు,ప్రేమ్ లాల్, పారిపెల్లి రాజేశం, కాసం సమ్మయ్య, రామ్ కొమురయ్య, పార్వతి సురేష్, రాజేందర్, సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజ్, ఎండి అప్రోచ్ ఖాన్, జెట్టి మల్లయ్య, వెల్ది ప్రభాకర్ లు పాల్గొన్నారు.

మార్కెట్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని మార్కెట్ వ్యాపారస్తుడు మాయ రమేష్ ఆధ్వర్యంలో పలువురు వ్యాపారులు పట్టణ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వ్యాపారాలు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా మార్కెట్ ప్రాంతంలో సమస్యలు తిష్ట వేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మార్కెట్ ప్రాంతంలో పలు ప్రాంతాల్లో కల్వర్ట్ లా నిర్మాణాలతో పాటు సీసీ రోడ్ల నిర్మాణాలు నిర్వహించాలని, ప్రధాన కూడలిలలో మిషన్ భగీరథుల పైప్ లైన్ ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట మురికి కాలువలు నిర్మించాలని కోరారు. అదేవిధంగా మార్కెట్లోని టీజి ఆర్టీసీ ప్రాంగణంలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రారంభించి, సంవత్సరం కావస్తున్న నేటికీ పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే మార్కెట్ ఏరియాలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాల్సిందిగా కోరారు.

పోరాటాలే కేంద్రంగా సిపిఎం జిల్లా మహాసభలు

సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

పట్టణంలో సిపిఎం పార్టీ జిల్లా 3వ మహాసభలు పోరాటాలే కేంద్రంగా నవంబర్ 8,9న నిర్వహించడం జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి తెలిపారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పాటు జిల్లాలోని 18 మండలాల నుంచి 300 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం బొగ్గు బ్లాక్ లను వేలంపాటలు పెట్టి సింగరేణి ప్రైవేటీకరణ చేయడానికి పూనుకోవడం జరుగుతుందని, వేలం పాట రద్దుచేసి బొగ్గు బ్లాక్ లను సింగరేణి సంస్థకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణం పరిధిలో తోళ్ల పరిశ్రమను నిర్మాణం చేసి, ప్రారంభం చేసి, మళ్లీ దాన్ని మూసి వేయడం జరిగిందని, వెంటనే తోళ్ళ పరిశ్రమను తెరిపించి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకురావడం కోసం మహాసభలు వేదికగా నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా అభివృద్ధి కోసం,ప్రజలేఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో బలమైన పోరాటాలు నిర్వహించడానికి కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్, గుల్లా బాలాజీ లు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 05-11-2024

మహిళల రక్షణ భద్రత కొరకే షీ టీమ్స్

విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి

షీ టీం ఎస్ఐ వి హైమ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

మహిళల రక్షణ భద్రతకి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటుందని, అది తమ బాధ్యతఅని షీ టీమ్ ఎస్ఐ వి హైమ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజీ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మిమ్స్ డిగ్రి కళాశాల విద్యార్తిని, విద్యార్థులకు సైబర్ క్రైమ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టం, షీ టీమ్స్, మహిళ చట్టాలు, భద్రత, ఆత్మహత్య లు, చదువుపై శ్రద్ధ, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు మొదలగు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ హేమ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న పరిణామాల పట్ల మహిళలు, బాలికలు అప్రమత్తంగా ఉ ండాలన్నారు. ఉన్నత శిఖరాలు అధిరోహించటానికి చదువు తప్ప వేరు మార్గం లేదని తెలిపారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి వృత్తిలో నైపుణ్యత సంపాదించుకుని మంచి ఉ ద్యోగాల్లో స్థిరపడాలన్నారు. అమ్మాయిలని ఎవరైనా వేధింపులకు గురి చేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లు అయితే వెంటనే రామగుండం షీ టీమ్ నంబర్ 6303 923 700 లేదా డయల్ 100, స్థానిక పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.ఎటువంటి విషయా లు ఉన్న తల్లిదండ్రులతో ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థినిలు నేటి కాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైంది చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృధా చేసుకోవడం జరుగుతుందని, విద్యార్థి దశలో సెల్ ఫోన్ వినియోగం తగ్గించుకుని, చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుండే చదువుపై శ్రద్ధ కనబరచాలి, చదువుతూనే ఏదైనా సాధించ వచ్చునని ఉద్యోగాల్లో ఉన్నత స్థితిలో ఉంటారని తెలిపారు. ఉ న్నత ఆశయాలు చదువులో ముందంజ సమాజంలో గొప్ప పౌరులుగా తీర్చి దిద్దడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు యుక్త వయస్సు లో తాత్కాలిక ఆనందాల కోసం ఆకర్షణలకు ప్రలోభాలకు గురై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, చిన్న చిన్న విషయాలకు ఆవేదనకు గురై, కృంగి పోయి, ఒత్తిడికి లోనై ఆత్మహత్యలకు పాల్పడ వద్దన్నారు. క్రమశిక్షణ, పట్టుదల తో సామర్థ్యం, బాధ్యతతో పనులు నిర్వహించుకోవడం,పెద్దలను తల్లితండ్రులను గౌరవించడం మొదలగు విషయాలను అలవర్చుకోవాలన్నారు. బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీం సిబ్బంది సతీష్,జ్యోతి, కళాశాల ప్రిన్సిపాల్ ఉ పేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను కలిసిన వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ సభ్యులు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

ఇటీవలే వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభించిన సందర్భంగా వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) కమిటీ సభ్యులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు ను కలిశారు. సోమవారం హన్మ కొండలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే నాగరాజు ను ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు మల్లెపాక కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు మునుకుంట్ల దేవేందర్, బుర్ర వెంకటరమణ, ట్రెజరరీ పిట్టల భాస్కర్, ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్, కార్యవర్గ సభ్యులు గడ్డం రాజేందర్, కత్తి వేణు, సమ్మెట రాజు, తాళ్లపల్లి హరీష్, మల్యాల నరేందర్, సట్ల అనిల్, వాంకుడోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ నేత తెల్ల హరికృష్ణ గురు స్వామి ఆధ్వర్యంలో

ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ..

అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారు మోగిన కూకట్ పల్లి గ్రామం...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో గల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ గురు స్వామి 18వ పడి సందర్భంగా ప్రత్యేక పూజలు హరికృష్ణ 18సార్లు క్రమం తప్పకుండా రామకృష్ణ గురు స్వామి చేతుల మీదుగా మాలధారణ చేసి 18వ సారీ మాలధారణ వేసుకొని కుటుంబ సమేతంగా అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన పూజారి యోగేశ్వర శర్మ కరకములతో మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. భజన కార్యక్రమం గర్లి రాజు గురు స్వామి ఆధ్వర్యంలో జరగగా సన్నిదాన స్వాములు రాహుల్ గురు స్వామి, క్రాంతి గద స్వామి, గురు చరణ్ కత్తి స్వామి, రాజు కన్నె స్వామి తీగుల పాండు గురు స్వాముల అందరూ కలిసి పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వాములు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తోటి పాత్రికేయ మిత్రులు తదిత రులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి వారి పూజా, భజన కార్యక్రమాన్ని వీక్షించి, అనంతరం అల్పారాన్ని స్వీకరించి ఆ అయ్యప్ప స్వామి కృపాకటాక్షకాలకు పాత్రులైనారు.

ఫతేనగర్‌లో రఘు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సదరన్ సమ్మేళనం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం ఫతే నగర్‌లో సదర్ సమ్మేళనం ఉత్సవాలు రఘు ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. సదర్ అంటే ప్రధానమైనది అని అర్థం. యాదవ సామాజికవర్గం ఒక ప్రధాన ఉత్సవంగా ఈ సదర్ సమ్మేళనం నిర్వహించుకుంటారు. తెలంగాణ ప్రభుత్వం సదర్ పడుగను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ జి.ఓ విడుదల చేయ డంతో యాదవ సోదరులు కొత్త ఉత్సాహంతో ఈ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. దీపావళి రెండో రోజు నిర్వహించే ఈ వేడుకలను వీక్షించేందుకు జనాలు పెద్ద ఎత్తున హాజరైనారు. ఈ కార్యమంలో దున్నపోతుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యమంలో ఆర్.కె రాజు పటేల్, కె.రాము ముదిరాజ్, మల్లేష్ యాదవ్, సతీష్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించిన ప్రెస్ క్లబ్ సభ్యులు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

ఎన్నో ఏళ్ళుగా వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) కమిటీ సభ్యులు అడిషనల్ కలెక్టర్ ఎం.విజయలక్ష్మి ని కోరారు. సోమవారం హన్మకొండలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రెస్ క్లబ్ సభ్యులు అడిష నల్ కలెక్టర్ ఎం.విజయలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు మల్లెపాక కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి మల్లే శం, ఉపాధ్యక్షులు మునుకుంట్ల దేవేందర్, బుర్ర వెంకటరమణ, ట్రెజరరీ పిట్టల భాస్కర్, ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్, కార్యవర్గ సభ్యులు గడ్డం రాజేందర్, కత్తి వేణు, సమ్మెట రాజు, తాళ్లపల్లి హరీష్, మల్యాల నరేందర్, సట్ల అనిల్, వాంకుడోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధి పనుల్లో జ్యాప్యం

ఆగ్రహం వ్యక్తంచేసిన ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బాలాజీ నగర్ డివిజన్ కె.పి.హెచ్.బి కాలనీ ధనలక్ష్మి సెంటర్ నేతాజీ పార్కు నందు అభివృద్ధి పనులు ఆగిపోయాయని పార్కులో పారిశుద్ధ్యం, ఎలక్ట్రిసిటీ, ఇంజనీరింగ్ పనులు పెండింగ్ లో ఉండడంవల్ల అభివృద్ధి పనులు ఆగిపోయాయని స్థానికులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదులకు మేరకు మాజీ కార్పొరేటర్ బాబురావు తో కలిసి నేతాజీ పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా నేతాజీ పార్క్ లో పనుల్లో అధికారులు జాప్యం చేయడం వల్లనే పనులు జరగడంలేదని ఎమ్మెల్యే అన్నారు. వాకింగ్ చేసుకునే వారికి అనుకూలంగా వాకింగ్ ట్రాక్ సరిగా లేదనీ , ఎలక్ట్రిసిటీ వల్ల పార్కులో సరైన లైటింగ్ లేకపోవడం, గత కొన్ని నెలలుగా పారిశుద్ధ్య కార్మికులు ఎక్కడి చెత్తను అక్కడే ఉంచి నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారని ఈ విధంగా అధికారులు నిర్లక్ష్య వైఖరికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులందరూ సమన్వయం చేసుకొని 15 రోజులలో పార్క్ లో ఉ న్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు నేతాజీ పార్క్ అందుబాటులో ఉండే విధంగా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు , కూకట్ పల్లి నియోజకవర్గం, కో ఆర్డినేటర్ సతీష్ ఆరోరా , ప్రభాకర్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన సీఐటీయూ సిహెచ్ రాములు

సన్మానించిన బాలానగర్ సిఐ నర్సింహా రాజు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బాలానగర్ నివాసి సీఐటీయూ నాయకుడు సిహెచ్ రాములు నిన్న రోడ్ పై శోభన నుండి రాజుకాలని వెళ్తుంటే తన ముందు టాటా ఏసీ వెకిల్ నడుచుకుంటూ వెళ్తున్న వ్యకినీ యాక్సిడెంట్ చేసి వెళ్తుంటే ఆ వాహనాన్ని వెంబడించి బోయినపల్లి చౌరస్తాలో పట్టుకోని వాహనాన్ని పోలీసులకు అప్పగించడం జరిగింది. యాక్సిడెంట్ సమయంలో ప్రతి వ్యకి ఇలా బాధ్యత మానవత్వాన్ని చాటాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు సీఐటీయూ రాములు నీ శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఎస్ ఐ రామ్ నారాయణ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఐలాపురం రాజశేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా బి బి పాటిల్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త -కూకట్ పల్లి

జహీరాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు బిజెపి రాష్ట్ర నాయకులు వీర శైవ లింగాయత్ ఫెడరేషన్ అధ్యక్షులు మిత బాషి, మృదుస్వభావి , కార్యదీక్షా పరులు బి బి పాటిల్ జన్మదిన వేడుకలు కూకట్పల్లి సాయి నగర్ లోని రాజేశ్వరి వృద్ధాశ్రమంలో ప్రగతి శీల వీర శైవ సేవ సమాజం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు విద్యావేత్త సంఘ సేవకులు రవీందర్ రావు అతిథి గా పాల్గొని బిబి పాటిల్ సేవలను వారు కాన్సర్ హాస్పిటల్ కు ఇచ్చిన విరాళం ఆధ్యాత్మిక సేవలను కొనియాడారు మరొక అతిథి ఆందోల్ నియోజకవర్గ బి జె పి ఇంచార్జి అడికే జగదీశ్వర్ మాట్లాడుతూ బిబి పాటిల్ ద్వారా రాజేశ్వరి వృద్ధాశ్రమానికి తగిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా వృద్ధులకు పళ్ళు, స్వీట్స్ భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల వీర శైవ సమాజం అధ్యక్షులు చింది బద్రీనాథ్, అధ్యక్షులు లద్దే నాగరాజు వైస్ ప్రెసిడెంట్ జితేందర్, సెక్రెటరీ విజయాలింగం రేవని జగదీశ్వర్, శివ, రామోజీ నవీన్ ఆకాంక్ష ఫౌండేషన్ అధ్యక్షులు చిట్నీడి వెంకట రామారావు, మేడిది సుబ్బయ్య ట్రస్ట్ అధ్యక్షులు ఎం వి రావు తదితరులు పాల్గొన్నారు...

అన్యాయం జరిగిన మహిళా కార్మికురాలి రూపకి నష్టపరిహారం

ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం లో బాలానగర్ ఇండస్ట్రీ ఏరియా మాధవి నగర్ లోనీ"పావి ప్రెస్ టూల్స్ వర్క్ షాప్" లో కార్మికురాలు రూప గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... పని చేస్తుండగా కార్మికురాలు రూప కు మధ్యలో రెండు వేలు పూర్తిగా కట్ కావడంతో వర్క్ షాప్ యజమాన్యం హాస్పిటల్ కి తీసుకెళ్లి వైద్యం చేయించారు... ఆ తర్వాత కార్మికురాలు కి నష్ట పరిహారం అవి ఏవి ఇవ్వకుండా వర్క్ షాప్ యజమాన్యం నిర్లక్ష్యం చేస్తూ పంపించేవారు, ఎవరికి చెప్పినా ఎవరు ఏమి చేయరు అని కార్మికురాలని నిర్లక్ష్యం చేస్తూ మాట్లాడేవారు..రూప అనే కార్మికురాలికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి కార్మికురాలు రూప కు జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, "పవి ప్రెస్ టూల్స్ వర్క్ షాప్" దగ్గరికి వెళ్లి యజమాన్యంతో మాట్లాడి కార్మికురాలికి రావలసిన నష్ట పరిహారం గురించి పలుమార్లు చర్చించి, కార్మికురాలు రూప కు నష్ట పరిహారం, 60,000/- రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికురాలు రూప మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి నా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

జెఎన్‌టియూహెచ్ యూనివర్సిటీ సౌత్ వెస్ట్ కరాటే జట్లు ఎంపిక

క్రీడాకారులను అభినందించిన ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జెఎన్టిహెచ్ యూనివర్సిటీలో పురుషులు మహిళల కరాటే జట్లను ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో ఈ జట్ల ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. యూనివర్సిటీ లో ఎంపికైన క్రీడాకారులు ఎల్ ఎన్ సి టి యూనివర్సిటీ బోపాల్ మధ్యప్రదేలో నవంబర్ 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరిగే సౌత్ వెస్ట్ చాంపియన్ షిప్ లో పాల్గొంటారు. ఈ సెలక్షన్ ట్రయల్స్ లో ఇంటర్నేషనల్ కోచ్ కీర్తన్, ఇతర కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

ఎపిలో టెట్ ఫలితాలు విడుదల

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. టెట్ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. అక్టోబర్ 3 నుంచి 21 వరకు టెట్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీ విడుదల చేసిన అనంతరం అభ్యంతరాలను స్వీకించి అక్టోబర్ 29న తుది కీ విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా టెట్‌కు 4.27 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 3.68 లక్షల మంది హాజరయ్యారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 05-11-2024

జిల్లా కలెక్టర్ సత్య శారదను కలిసిన వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ సభ్యులు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

నూతనంగా నియమితులైన వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ని కలిశారు. సోమవారం హన్మకొండలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్య శారద ను ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు మల్లెపాక కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు మునుకుంట్ల దేవేందర్, బుర్ర వెంకటరమణ, ట్రెజరరీ పిట్టల భాస్కర్, ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్, కార్యవర్గ సభ్యులు గడ్డం రాజేందర్, కత్తి వేణు, సమ్మెట రాజు, తాళ్లపల్లి హరీష్, మల్యాల నరేందర్, సట్ల అనిల్, వాంకుడోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక సోమవారం వేళ.. భక్తులతో కిటకిటలాడుతున్న శివాలయాలు

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య దంపతులు

టైమ్స్ఆఫ్ వార్త - వర్ధన్నపేట:

కార్తీక మాసం పురస్కరించుకొని వందలాదిమంది భక్తులు ప్రముఖ ఆలయాలను సందర్శించారు. కార్తీకీమాసం తొలి సోమవారం కావడంతో వేకువజామునే భక్తులు పుణ్య స్నానాలు చేసి ప్రధాన ఆలయాలకు చేరుకుంటున్నారు. గంటల కొద్ది క్యూలో నిల్చొని ప్రధాన ఆలయాల్లో స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. నవంబరు 2 నుంచి డిసెంబరు ఒకటో తేదీ వరకు కార్తీక మాసోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. కార్తీక మాసం తొలి సోమవారం రోజున ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య దంపతులు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అర్చకులు సారయ్య దంపతులను ఘనంగా సన్మానించారు.

ఒక సర్వే నెంబరులో రిజిస్ట్రేషన్లు

- ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు అడ్డుకున్న అధికారులు
- ప్రైవేటు డాక్యుమెంట్ రైటర్ల కనుసన్నల్లో మున్సిపల్ ఇంటి నెంబర్లతో ముమ్మరంగా రిజిస్ట్రేషన్లు?
- నిషేధిత భూములపై స్థిరాస్తి హక్కులను కల్పిస్తున్న సబ్ రిజిస్ట్రార్లు?
- అక్రమ నిర్మాణాను అనుమతిస్తున్న మున్సిపల్ అధికారులు??
- అవినీతి అధికారులపై కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలంటున్న పట్టణ ప్రజలు

టైమ్స్ఆఫ్ వార్త - యాదాద్రి

మున్సిపల్ అధికారులు, గ్రామపంచాయతీల అధికారులు వారి ప్రాంతాల అభివృద్ధి కోసం వారి పరిదుల్లో కలిగివున్న గృహాలకు కేవలం ఆస్తి పన్ను వసూలు కోసం ఇంటి నెంబర్ లను కేటాయిస్తుంటారు. ఇదే అదునుగా మునిసిపల్ అధికారులు కేటాయిస్తున్న ఇంటి నెంబర్లను ఆస్రాగా చేసుకొని అనధికారిక డాక్యుమెంట్ రైటర్లు సబ్ రిజిస్ట్రార్లలతో కుమ్మక్కై గజానికి నాకొంత నీకింతా అని పంచుకొని ఎటువంటి లింక్ డాక్యుమెంట్ లేకుండా రిజిస్ట్రేషన్లు చేస్తూ స్థిరాస్తి హక్కులను కల్పిస్తున్నారు. ప్రభుత్వ అధికారాలను దుర్వినియోగం చేస్తున్న అవినీతి అధికారులపై విచారణ జరిపి చర్యలు చేపట్టే అధికారులు కరువయ్యారని ప్రజల ఆరోపిస్తున్నారు. 2019 నూతన మున్సిపల్ చట్టాన్ని ఆసరా చేసుకుని అక్రమార్కులు సెల్ఫ్ అసెస్ మెంట్ట్ పేరిట ఇంటి నిర్మాణ అనుమతుల కోసం సంబంధిత డాక్యుమెంట్లతో మున్సిపల్ కమిషనర్లకు ఆర్చిదారులు ఆన్ లైన్ లో అప్లై చేయాల్సింటుంది. అట్టి సెల్ఫ్ అసెస్ మెంట్ దరఖాస్తులు వాటితో జతపరచిన డాక్యుమెంట్లన్ని మున్సిపల్ కమిషనర్ సైట్‌లో లాగిన్ అయిన ఫైళ్ళన్ని మున్సిపల్ కమిషనర్ టాక్స్ కలెక్షన్ ఆరేఐ లతో పాటు టౌన్ ప్లానింగ్ అధికారులకు పూర్తిస్థాయిలో విచారణ జరిపి నివేదికలను సమర్పించేందుకు ఫార్వర్డ్ చేస్తుంటారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపిన అనంతరం నివేదికలతో తిరిగి కమిషనర్ లాగిన్‌కు లింక్ చేసి ఆర్జిదారుడి దస్తావేజులు సక్రమంగా ఉన్నాయా.. ఉంటే అనుమతించాలి లేకపోతే తిరస్కరించాలని కోరుతూ నివేదికలను సదరు కమిషనర్ లాగిన్ లో పొందుపరుస్తారు. సదరు ఆర్చిదారుడి సెల్ఫ్ అసెస్మెంట్ దరఖాస్తును ఆమోదించడమా, లేక తిరస్కరించుట జరుగుతుంది. అంతేగాక డాక్యుమెంట్ లలో పేర్కొన్న సర్వేనెంబర్లు, ఆర్జీదారుడు నిర్మించ తలపెట్టిన భూమి వివరాలను కూడా తహసిల్దార్ కార్యాలయం నుండి నివేదికలను తీసుకోవాల్సి ఉంటుంది. తదనంతరం సెల్ఫ్ అసెస్మెంట్ ఆర్జిపై మున్సిపల్ అధికారులు తదుపరి చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. అయితే టైటిల్ స్పష్టం చేసి అనుమతులు ఇవ్వాల్సిన అధికారులు తమకు పట్టనట్లు ఖాయా పియా చల్దియా బల్దియా అన్న చందానా మున్సిపాలిటీల పరిధిలో కలిగి ఉన్న పట్టా భూములా? లేక..నిషేధిత భూములా అన్న విషయాన్ని నిర్ధారణ చేసుకునే పరిజ్ఞానం లేని అధికారులు గుడ్డిగా అనుమతులు ఇవ్వటం, తదనంతరం ఆరోపణలు వస్తే విచారం జరిపి చేతులు దులుపుకోవడం వంటి చర్యలు కోక కొల్లాలని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో పట్టణ మున్సిపల్ పరిధిలో కలిగియున్న సర్వేనెంబర్ 614, 615, 616లలో సుమారు 6-26 ఎకరాల సర్కారీ భూములు ఉన్నట్లు రెవిన్యూ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రభుత్వ భూములలో గృహ నిర్మాణాల కోసం గతంలో ప్రభుత్వం కొందరికి పట్టాలు కూడా జారీ చేసింది. మరికొందరు అందిన కాడికి ఖాళీ భూములు దండు కుందామన్న చందాన ఆక్రమించుకొని గృహ గృహ నిర్మాణాలు చేపట్టారు. అయితే ఈ క్రమంలో సాల్వేల్ శ్రీనివాస్, సాల్వేర్ నగేష్ అను వారాలు డాక్యుమెంట్ నెంబర్ 8410/2021 తేది.9-08-2021 ద్వారా పోత్నాక్ రాఘవేందర్ అను వ్యక్తి 572 గజాల ప్లాట్ భూమిని ఆరు వందల పదకొండు సర్వే నెంబర్లో కొనుగోలు చేశాడు. సదరు పోత్నాక రాఘవేందర్ అందులో నుండి 130 గజాల ప్లాటును డాక్యుమెంట్ నెంబర్ 12194/2022 తేదీ 28/11/ 2022న భానుక నరసింహ పేరిట రిజిస్ట్రేషన్ అయింది. తదనంతరం భానుక నరసింహ నాంపల్లి సుజాత పేరిట డాక్యుమెంట్ నెంబర్ 7645/2023 తేది.26/10/2024న రిజిస్ట్రేషన్ చేసి అదే రోజు సదరు డాక్యుమెంట్ను క్యాన్సిలేషన్ చేసి నాంపల్లి సుజాత పేరిట డాక్యుమెంట్ నెంబర్ 7676/2024 తేది.26/10/2024 ద్వారా రిజిస్ట్రేషన్ చేసాడు. ఈ క్రమంలో 25 వార్డుకు చెందిన బెండ లాలరాజ్ అను అతను మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసే అడ్డుకున్నాడు. అనంతరం మున్సిపల్ అధికారులు నిర్మాణ పనులను ఆపి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో అవార్డు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకుల మధ్య ఆరోపణలు ప్రత్యారోపణలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. సదరు వ్యక్తి ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపట్టాలంటే అప్పటి జిల్లా కలెక్టర్ కు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్నాడు. పై దరఖాస్తుపై స్పందించిన భువనగిరి మున్సిపల్ కమిషనర్ విచారణ జరిపి ఇంటి నెంబర్ 3-11-121/ఎ/1 గలఇల్లు ఆన్ లైన్లో రాఘవేందర్ అను వారి పేరు కలదని, అతను తేదీ 5-7-2021న సెల్ఫ్ అసెస్ మెంట్ విధానంలో దరఖాస్తు చేసుకున్నాడని. ఇట్టి ఇల్లు నెంబర్ మాయ దశరథ తండ్రి రామచందర్ ల పేర పొందడం జరిగిందని సదరు ఆర్జిదారుడికి లేక ద్వారా తెలిపారు. అంతేగాక మున్సిపల్ టాక్స్ రూపేనా తేదీ 7-8-2021 న 1049 రూపాయలను కూడా చెల్లించారని, ప్రస్తుతం ఇంటి నెంబర్ 3-11-121/ఎ/1 లో ఎటువంటి నిర్మాణం లేదని ఆర్జీదారుడు బెండ లాల్ రాజుకు ఫైల్ నెంబర్. ఆర్ టి ఐ/35/2024 తేది.14-10-2024 న తెలియజేశారు. అంతేగాక రిజిస్టర్ డాక్యుమెంట్ హెూల్డర్లకు మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారని, డాక్యుమెంట్ల క్యాన్సిలేషన్ కు భువనగిరి సబ్ రిజిస్టార్ తో పాటు జిల్లా కలెక్టర్ కు లేఖ ద్వారా మున్సిపల్ కమిషనర్ కోరినట్లు విశ్వసనీయమైన సమాచారం. ఇదిలా ఉండగా ఆరు వందల పదకొండు సర్వే నెంబర్ లో కొనుగోలు చేసి సెల్ఫ్ అసెస్ మెంట్ కోరుతూ టాక్స్ డబ్బులు చెల్లించిన వ్యక్తుల లావదేవీలపై సమగ్ర విచారణ జరిపి ఇంటి నెంబర్ పై రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్టర్ పై కఠిన చర్యలు చేపడితే భవిష్యత్తులో ఎటువంటి చర్యలకు అధికారులు పూనుకోరని నెటిజన్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ తో కోరుతున్నారు. అదేవిధంగా సర్వే నెంబర్లు సరి చేసుకోకుండా కేవలం ఇంటి నెంబర్లపై ముమ్మరంగా డబ్బుకు ఆశపడి రిజిస్ట్రేషన్ చేస్తున్న, చేపిస్తున్న ప్రైవేటు డాక్యుమెంట్ రైటర్ లపై కూడా విచారణ జరిపి చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు యాదాద్రి జిల్లా కలెక్టర్ తో కోరుతున్నారు.

నేడే తీర్పు



వాషింగ్టన్: అమెరికా ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. భా రత కాలమానం ప్రకారం మంగళవారం సాయంత్రం ఓ టింగ్ ప్రక్రియ మొదలు కానుంది. 27 కోట్ల మంది అగ్రరాజ్యం ఓటర్లు తమ హక్కును వినియోగించుకునేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. వీరిలో ఇప్పటికే 7కోట్లకుపైగా మంది ఎర్లీ ఓటింగ్‌లో భాగంగా తమ ఓటు హక్కును వి విధ మార్గాల ద్వారా వినియోగించుకున్నారు. అధ్యక్ష పదవి కోసం ప్రధానంగా రిపబ్లికన్ల తరపున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, డెమోక్రాట్ల నుంచి కమలా హారిస్ బరిలో ఉన్నారు. అమెరికాలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో సమయానికి పోలింగ్ ప్రక్రియ మొదలవుతుంది. ఆయా రా ష్ట్రాల్లో ఉదయం 7గంటల నుంచి రాత్రి 9గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ సాగుతుంది. మరికొన్ని రాష్ట్రాల్లో అర్ధరాత్రి వరకు పోలింగ్ సాగే అవకాశాలున్నాయి. అయితే అమెరికా ఎన్నికల ఫలితాన్ని తేల్చే వాటిలో స్వింగ్ స్టేట్స్ గా పిలుచుకుంటున్న ఏడు రాష్ట్రాలు కీలక పాత్ర పోషించనున్నాయి. అమెరికాలోని 50 రాష్ట్రాల్లో చాలావరకు రిపబ్లికన్, డెమొక్రటిక్ పార్టీల్లో ఏదో ఒకదానికి స్పష్టంగా మద్దతిచ్చేవే కావడంతో వాటిని సేఫ్ స్టేట్స్‌గా పిలుస్తారు. ప్రతి అధ్యక్ష ఎన్నికల్లోనూ సదరు రాష్ట్రాలను ఆయా పార్టీ లే గెలుచుకుంటాయి. ఎటూ తేల్చుకోని ఓటర్లు ఎక్కువ గా ఉండే కొన్ని రాష్ట్రాలను స్వింగ్ స్టేట్స్‌గా పేర్కొంటారు. పెన్సిల్వేనియా, విస్కాన్సిన్, మిషిగన్, నార్త్ కరోలినా, జార్జియా, నెవడా, అరిజోనా ఈ ఏడు స్వింగ్ స్టేట్స్‌లలో 93 ఎలక్టోరల్ ఓట్లు ఉన్నాయి. వీటిలో మెజారిటీ ఓట్లను సాధించినవారే అమెరికా అధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకుంటారు. మొత్తానికి 270 ఎలక్టోరల్ ఓట్లు సాధించిన వారికే అధ్యక్ష పీఠం వశమవుతుంది. జనవరి 6న కాం గ్రెస్ సమావేశమై ఎలక్టోరల్ ఓట్లను ధృవీకరించి విజేతను ప్రకటిస్తుంది. జనవరి 20న నూతన అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం, అధికా బదిలీ ప్రక్రియ సాగుతుంది.

సర్వేల కలకలం

పోలింగ్‌కు కొన్ని గంటల ముందు అట్లాస్ ఇంటెల్ తా జా పోల్ సర్వేను ప్రకటించడం చర్చనీయాంశమైంది. స్వింగ్ స్టేట్స్‌లో డొనాల్డ్ ట్రంప్ పుంజుకున్నట్లు ఆ సర్వే వెల్లడించింది. కమలా హారిస్‌తో పోల్చితే ట్రంప్‌కు 1.8 శాతం మంది అధికంగా మద్దతు పలుకుతున్నట్లు వెల్లడించింది. నవంబర్ నెలలో తొలి వారంలోనే ఈ సర్వే ని ర్వహించినట్లు అట్లాస్ వివరించింది. అరిజోనా, నెవడా, నార్త్ కరోలినా రాష్ట్రాల్లో ట్రంప్ స్పష్టమైన ఆధిక్యాన్ని చాటబోతున్నట్లు తెలిపింది. మరోవైపు కీలకమైన అయో వా రాష్ట్రంలో హారిస్‌దే పైచేయి అని, 47శాతం మంది ట్రంప్‌తో పోల్చితే ఆమెకు 3శాతం అధికంగా మద్దతు లభిస్తోందని ఓ సర్వేలో వెల్లడైంది. అయితే దీనిపై ట్రంప్ మండిపడ్డారు. అది ఫేక్ సర్వే అని, 'ఐయామ్ నాట్ డౌ న్' అని స్పష్టం చేశారు. అయితే సెప్టెంబర్ నెలలో నిర్వహించిన అదే సర్వేలో ట్రంప్ ఆధిక్యంలో ఉన్నట్లు తెలపడం విశేషం. ఇక్కడ 2020 అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఆధిపత్యాన్ని చాటారు.

న్యూయార్క్‌లో బెంగాలీలోనూ బ్యాలెట్

ఓటర్లకు సౌలభ్యంగా ఉండేందుకు ఆయా రాష్ట్రాలు వివిధ భాషల్లో బ్యాలెట్‌లను అందుబాటులో ఉంచుతున్నాయి. ఈ క్రమంలో న్యూయార్క్ రాష్ట్రం ఇంగ్లీష్‌కు అ దనంగా మరో ఐదు భాషల్లో వీటిని ముద్రించగా, అం దులో భారతీయ భాష 'బెంగాలీ' ఉండటం విశేషం. " ఎన్నికల ప్రక్రియలో ఇంగ్లీష్ కాకుండా మరో నాలుగు భాషలకు చోటు కల్పించాం. చైనీస్, స్పానిష్, కొరియన్, బెంగాలీ భాషల్లో బ్యాలెట్ అందుబాటులో ఉంది " అని న్యూయార్క్ రాష్ట్ర ఎన్నికల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మైఖేల్ జే రియాన్ పేర్కొన్నారు.ఇక్కడ స్థిర పడిన వారికి ఇంగ్లీష్ తెలిసినప్పటికీ, మాతృభాషలో అందుబాటులోఉండటం ఆయా ప్రాంతాల వారికి సంతోషకర అంశమన్నారు. అ యితే భారత్‌లో అనేక భాషలున్నప్పటికీ గతంలో కోర్టు లో వేసిన ఓ దావా వల్ల ఎన్నికల ప్రక్రియలో బెంగాలీకి చోటు లభించింది. ఎన్నికల నిర్వహణలో అనేక దేశాలు ఏకీకృత వ్యవస్థను అనుసరిస్తున్నప్పటికీ, అమెరికా మా త్రం ఇందుకు భిన్నం. ప్రచార చట్టాలను ఫెడరల్ ఎలక్షన్ కమిషన్ పర్యవేక్షిస్తుండగా, ఎన్నికల ప్రక్రియను మాత్రం ఆయా రాష్ట్రాలు ప్రత్యేక నిబంధనలను పాటిస్తాయి.

టెట్ నోటిఫికేషన్ విడుదల

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్ విడుదలైంది. అన్నట్టుగానే ప్రభుత్వం ఏడాదిలోనే రెండో సారి టెట్ నోటిఫికేషన్ ఇవ్వటం విశేషం. గత మే నెలలో తొలిసారి టెట్ పరీక్షలు జరుగగాగా, తాజాగా మరోమారు నోటిఫికేషన్ విడుదల చేసింది. వచ్చే ఏడాది జనవరిలో టెట్ నిర్వహించనున్నట్టు పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. 2025 జనవరి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ పరీక్షను నిర్వహించనున్నారు. టెట్ రాసేందుకు అర్హులైన అభ్యర్థులు మంగళవారం(నవంబర్ 5) నుంచి 20వ తేదీ లోపు టెట్ రాసేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఇవి నరసింహారెడ్డి వెల్లడించారు. పాఠశాల విద్యా అధికారిక వెబ్ సైట్ **http://schooledu.telanganga.gov.in**లో మరింత సమాచారం పొందవచ్చని పేర్కొన్నారు. ఆగస్టులో జాబ్ క్యాలెండర్ విడుదల సందర్భంగా ప్రభుత్వం ఏడాదికి రెండు సార్లు టెట్ నిర్వహిస్తామని ప్రభుత్వం తెలిపిన విషయం తెలిసిందే. ఇప్పటికే మే నెలలో ఒకసారి టెట్ నిర్వహించగా, తాజాగా మరోసారి నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు ఆరు సార్లు టెట్ పరీక్షలు నిర్వహించగా జనవరిలో జరిగేది ఏడోసారి కానుంది.

టెట్ రాసేందుకు అర్హత :

టెట్ పేపర్-1కు డి.ఇడి, పేపర్ -2కు బి.ఇడి పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులు. స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందేందుకు టెట్ అర్హత ఉండాలని చెబుతుండటంతో వేల మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు కూడా పరీక్షకు హాజరుకానున్నారు. టెట్ ప్రవేశపెట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు తొమ్మిది సార్లు పరీక్షలు నిర్వహించగా జనవరిలో పదోసారి జరగనుంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గత మే పరీక్షతో కలుపుకొని ఆరుసార్లు పరీక్షలు జరిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రెండోసారి టెట్‌ను నిర్వహిస్తుండటం విశేషం.

ఇక నుంచి ఏటా రెండుసార్లు టెట్

ఉపాధ్యాయ ఉద్యోగార్థులకు నిర్వహించే ఉపాధ్యాయ అర్హత (టెట్) పరీక్షను ఇక నుంచి డిఎస్‌సి నోటిఫికేషన్‌తో సంబంధం లేకుండా ఏటా రెండు సార్లు నిర్వహించాలని ప్రభుత్వం గతంలోనే నిర్ణయించిన విషయం తెలిసిందే. ఏటా జూన్, డిసెంబర్ లేదా జనవరి నెలల్లో టెట్ పరీక్షను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. గతంలో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వం ఏడాదిలోనే రెండో టెట్ నోటిఫికేషన్ జారీ చేసింది. టెట్ నిర్వహణకు 90 రోజుల సమయం పట్టనుండగా, అంతకు ముందే నోటిఫికేషన్‌ను విడుదల చేస్తున్నారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సిఆర్‌టి) ఏటా రెండుసార్లు టెట్‌ను నిర్వహించాలి. అంతే కాకుండా టెట్ గడువును 7 ఏండ్ల నుంచి జీవితకాలానికి గతంలోనే ఎన్‌సిటిఇ పొడగించింది.

సర్పంచ్‌లకు బకాయిలు చెల్లిస్తాం

(మొదటి పేజీ తరువాయి)..

ఎవరు కాదన్నా కులగణన ఆగదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కులగణనకు ప్రభుత్వం ముందుకు వెళుతుంటే ఇది ఇష్టం లేని కొన్ని రాజకీయ పార్టీలు కళ్లల్లో కట్టేలు పెట్టేలా అవాంతరాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. భవిష్యత్‌లో ప్రతిపక్షాల ఉనికి ఉండాలంటే కులగణనకు సహకరించాలన్నారు.

నైట్ పార్టీలపై నిషేధం లేదు

హైదరాబాద్ శివార్లలో ఫాంహౌస్ కల్చర్, నైట్ కల్చర్ నడుస్తోందని, వాటిపై తాము ఎలాంటి అభ్యంతరం చెప్పడం లేదని మంత్రి పొన్నం తెలిపారు. తెలంగాణలో మద్యపాన నిషేధం కూడా లేదని, కానీ, అదంతా చట్టానికి లోబడే ఉండాలన్నారు. అశ్లీలత, మాదక ద్రవ్యాలు లేకుండా పార్టీలు చేసుకుంటే ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం ఉండదన్నారు. కానీ, పక్కవారి ఫిర్యాదుతో అధికారులు దాడులు చేస్తే దానిని ప్రభు త్వంపై నెట్టడం సరికాదన్నారు. ఉద్యమాలు, నిరసనలపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం లేదని మంత్రి పొన్నం అన్నారు. తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై పునః సమీక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇంకా మెరుగైన సేవలు ఏం చేయాలే అవే చేస్తామన్నారు. బిఆర్ఎస్, బిజెపి నేతలు తమ ప్రభుత్వానికి సూచనలు చేస్తే ఎలాంటి అభ్యంతరం లేదని తాము వాటిని స్వీకరిస్తామన్నారు.

ఏడాదిలో వందేళ్ల విధ్వంసం!

(మొదటి పేజీ తరువాయి)..

ఉద్యోగులు, ఆటోడ్రైవర్లు, చేనేత కార్మికులు, మూసీ, హైడ్రా బాధితులు.. ఇలా సమాజంలో అన్ని వర్గాలను వంచించారని ఆరోపించారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలంటూ ఊదరగొట్టి.. వాటిని అమలు చేయలేక చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు. ఏడాదిలో కాంగ్రెస్ సర్కారు పాలనా వైఫల్యాలు చిత్రగుప్తుడి చిట్టా అంత ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ట్విటర్‌లో మాత్రం పూర్తిగా రుణమాఫీ చేశామంటూ సిగ్గులేకుండా అబద్ధాలను ప్రచారం చేసుకుంటోందని, కనీసం రైతులు పండించిన పంటను కూడా కొనుగోలు చేయలేని దద్దమ్మల్లా తయారయ్యారని దుయ్యబట్టారు. 'మూసీ, హైడ్రా పేరుతో మీ సీఎం పేద, మధ్య తరగతి ప్రజల పొట్ట కొడుతున్నారు. తెలంగాణలో చిన్నపిల్లాడు పిలిచినా వస్తానంటూ బీరాలు పలికిన మీరు (రాహుల్) ఇన్నాళ్లు ఎక్కడ దాక్కున్నారు? స్వయంగా అశోక్‌నగర్‌కు వచ్చి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలకు నాది భరోసా అన్నావ్. ఆ నిరుద్యోగులను మోసం చేస్తున్నందుకు సిగ్గనిపించడం లేదా? ఇప్పుడు ఆటో డ్రైవర్లు, విద్యార్థులు, నిరుద్యోగులు, హైడ్రా బాధితుల వద్దకు వెళ్లే దమ్ముందా?' అని రాహుల్‌ని నిలదీశారు. సీఎం, మంత్రులు తెలంగాణను అడ్డగోలుగా దోచుకునే కార్యక్రమం పెట్టుకున్నారని, ఎవరి ట్యాక్స్ వాళ్లకు కట్టే పరిస్థితి తెచ్చారని కేటీఆర్ ఆరోపించారు. సీఎం బహిరంగంగానే ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఇది చాలదన్నట్లుగా రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని.. ఈ సొమ్ములో ఢిల్లీ వాటా ఎంతో రాహుల్ చెప్పాలని నిలదీశారు.